RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM : HYDERABAD | సంపుటి : 11 | సంచిక : 06 | మంగళవారం 12 - 08 - 2025 | ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ | అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ | పేజీలు : 08 | వెల : 2 రూ/-

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

### సీఎల్పీగా ఉన్న తాను

## సీఎం పదవిని ఆశించానన్న భట్టి

- ముఖ్యమంత్రి పదవిపై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆసక్తికర వ్యాఖ్యలు
- డిప్యూటీ సీఎం పదవితో సంతోషంగా ఉన్నానని వెల్లడి
- కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇస్తామని మాట ఇచ్చింది నిజమేనన్న భట్టి
- గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుకు ఎలా కట్టాలో ఏపీ ప్రభుత్వానికి తెలిస్తే... ఆ ప్రాజెక్టును ఎలా ఆపాలో తమకు తెలుసని భట్టి అన్నారు
- కాళేశ్వరం ప్రాజెక్టుపై నివేదికను అసెంబ్లీలో పెడతామన్నారు
- అవినీతికి పాల్పడిన వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవాలో అసెంబ్లీ నిర్ణయిస్తుందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చెప్పారు



తాను ముఖ్యమంత్రి పదవిని ఆశించిన మాట నిజమేనని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క అన్నారు. సీఎల్పీ లీడర్ గా ఉన్న తాను సీఎం పదవిని ఆశించానని చెప్పారు. కానీ, పార్టీ హైకమాండ్ తనకు డిప్యూటీ సీఎం పదవి ఇచ్చిందని... ఈ పదవితో తాను సంతోషంగానే ఉన్నానని తెలిపారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇస్తామని హామీ ఇచ్చిన మాట కూడా వాస్తవమేనని భట్టి చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటుతుందని... కాంగ్రెస్ దరిదాపుల్లోకి కూడా బీజేపీ, బీఆర్ఎస్ లు రాలేవని అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ నేతల మధ్య సఖ్యత లేదనే వార్తలపై ఆయన స్పందిస్తూ - మిగతా 2 లో

## టాలీవుడ్‌లో ఆగిన సినిమా షూటింగులు ప్రభుత్వానికి చేరిన వివాదం

- వేతనాల పెంపు డిమాండ్‌తో సినీ కార్మికుల సమ్మె
- నిలిచిపోయిన తెలుగు సినిమా షూటింగులు
- రంగంలోకి దిగిన తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి
- చర్చల ద్వారా సహేతుకమైన పరిష్కారం కనుగొనాలని మంత్రి సూచన
- 30 శాతం పెంపు చిన్న సినిమాలకు భారమంటున్న నిర్మాతలు
- తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు, ప్రముఖ నిర్మాత జెమిని కిరణ్, సుప్రియ, రాష్ట్ర హోం శాఖ కార్యదర్శి రవి గుప్తా తదితరులు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డితో హైదరాబాద్‌లో సమావేశం



తెలుగు చిత్ర పరిశ్రమలో కార్మికుల వేతనాల పెంపు వివాదం తీవ్రరూపం దాల్చింది. షూటింగులు నిలిచిపోవడంతో ఏర్పడిన సంక్షోభాన్ని పరిష్కరించేందుకు తెలంగాణ ప్రభుత్వం చొరవ తీసుకుంది. సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి - మిగతా 2 లో

### రేవంత్ ప్రభుత్వంపై కోమటిరెడ్డి మరో సంచలనం!




తెలంగాణ కాంగ్రెస్ లో కొత్త సమీకరణాలు తెర మీదకు వస్తున్నాయి

కాంగ్రెస్ నేతల వ్యాఖ్యలు పార్టీలో రోజు రోజుకీ పెరుగుతున్నాయి

మంత్రి పదవి ఆశించి భంగపడిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మరోసారి పరోక్ష వ్యాఖ్యలు

సోషల్ మీడియా జర్నలిస్ట్ లపై రేవంత్ ఫైర్ అయితే ఇది సరైన విధానం కాదని రాజగోపాల్ రెడ్డి సోషల్ మీడియాలో పోస్టు

## 'దేశ భద్రత కోసం ఎలాంటి చర్యలకైనా వెనుకాడబోం'

- పాక్ అణుబాంబు వ్యాఖ్యలపై భారత్ కౌంటర్
- అమెరికా అండతో అసలు రంగు చూపిస్తోన్న పాక్
- మునీర్ 'అణు బెదిరింపుల'పై భారత్ మండిపాటు
- పాకిస్థాన్ అణ్వాయుధాలు కలిగిన ఉన్మాద దేశమని తీవ్ర స్థాయిలో విరుచుకుపడింది
- భవిష్యత్తులో భారత్ నుంచి తమ అస్థిత్వానికి ముప్పు ఎదురైతే తమతో పాటు సగం ప్రపంచాన్ని నాశనం చేస్తామంటూ మునీర్ ప్రేలాపనలు
- సింధూ నదిపై భారత్ డ్యామ్‌లు నిర్మించే వరకు మేం ఎదురుచూస్తామని, ఆ తర్వాత వారు కట్టే ఆనకట్టలను 10 క్షిపణులతో పేల్చేస్తామని అన్నారు.
- ఇలాంటి అణు బెదిరింపులకు భారత్ భయపడదు. దేశ భద్రత కోసం ఎలాంటి చర్యలకైనా వెనుకాడబోం" – భారత విదేశాంగ శాఖ



అమెరికా పర్యటనలో ఉన్న పాకిస్థాన్ సైన్యాధిపతి అసీం మునీర్ భారత్‌పై చేసిన అణు బెదిరింపులకు ఇండియా దీటుగా బదులిచ్చింది. పాకిస్థాన్ అణ్వాయుధాలు కలిగిన ఉన్మాద దేశమని తీవ్ర స్థాయిలో విరుచుకుపడింది. అమెరికా అండ చూసుకుని ఇప్పుడు పాకిస్థాన్? తన అసలు రంగు చూపిస్తోందని దుయ్యబట్టింది. ఈ మేరకు కేంద్ర విదేశాంగ శాఖ ఓ ప్రకటన విడుదల చేసింది. దేశ భద్రత కోసం అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపింది."అణ్వాయుధాల వినియోగంపై బెదిరింపులు చేయడం పాకిస్థాన్‌కు అలవాటే. ఇలాంటి వ్యాఖ్యలతో ఆ దేశం ఎంత దుర్మార్గంగా వ్యవహరిస్తోందో అంతర్జాతీయ సమాజం అర్థం చేసుకోవాలి. పాక్ అణ్వాయుధాలపై ఎవరి నియంత్రణ ఉందో దీన్ని బట్టి స్పష్టం అవుతోంది. అక్కడ సైన్యం, ఉగ్ర ముఠాలతో చేతులు కలిపింది. అమెరికా గడ్డపై మునీర్ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం విచారకరం. అయితే, - మిగతా 2 లో

## రాహుల్ గాంధీ అరెస్ట్.. ఢిల్లీలో హైటెన్షన్

ఈసీ కార్యాలయానికి కూటమి ఎంపీల ర్యాలీ

అడ్డుకున్న పోలీసులు.. ఖర్గే, అఖిలేశ్ యాదవ్ సహా పలువురి అరెస్ట్

ప్రత్యేక బస్సుల్లో పోలీస్ స్టేషన్ కు తరలించిన పోలీసులు

భేటీకి 30 మందికి అనుమతిస్తామని ఎన్నికల సంఘం ప్రకటించగా.. అందరం కలిసే వెళతామన్న ఇండియా కూటమి ఎంపీలు

పోలీసులు అడ్డుగా పెట్టిన బారికేడ్లు ఎక్కి అవతలకు దూకి రోడ్డుపై బైఠాయింపు

దీంతో ఇండియా కూటమి ఎంపీలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు




## 'స్త్రీ శక్తి' స్కీమ్ ఫ్రీ బస్ మార్గదర్శకాలు ఇవే!

- ఏపీ మహిళలకు స్వాతంత్ర్య దినోత్సవ కానుకగా కూటమి ప్రభుత్వం 'స్త్రీ శక్తి' స్కీమ్ ప్రారంభిస్తోంది
- ఆగస్టు 15 నుంచి రాష్ట్రవ్యాప్తంగా మహిళలు, బాలికలు, ట్రాన్స్‌జెండర్లకు ప్రారంభం కానున్న ఆర్టీసీ ఉచిత ప్రయాణ పథకం
- తాజాగా ఉచిత బస్సు ప్రయాణానికి సంబంధించి రవాణాశాఖ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే ఉత్తర్వులు జారీ చేశారు
- రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై ప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల
- ఐదు కేటగిరీల్లో ఉచిత ప్రయాణాన్ని కల్పిస్తున్నట్లు ప్రభుత్వం వెల్లడి
- అంతరాష్ట్ర బస్సు సర్వీసుల్లో ఉచితం వర్తించదు
- తిరుమల-తిరుపతి,ఆర్టీసీ నాన్ స్టాప్, ఇతర రాష్ట్రాల మధ్య తిరిగే అంతర్రాష్ట్ర బస్సు సర్వీసుల్లోనూ ఉచిత ప్రయాణం వర్తించదని ప్రభుత్వ స్పష్టం
- ఏపీఎస్ఆర్టీసీకి చెందిన ఇతన క్యాటగిరిలకు చెందిన సప్తగిరి ఎక్స్ ప్రెస్, ఆల్ట్రా డీలక్స్, సూపర్ లగ్జరీ, స్టార్ లైనర్, ఏసీ బస్సులకు 'స్త్రీ శక్తి' పథకం వర్తించదు




అమరావతి : ఏపీ మహిళలకు స్వాతంత్ర్య దినోత్సవ కానుకగా కూటమి ప్రభుత్వం 'స్త్రీ శక్తి' స్కీమ్ ప్రారంభిస్తోంది. ఆగస్టు 15 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలు, బాలికలు, ట్రాన్స్‌జెండర్లు ఉచితంగా ప్రయాణించవచ్చు. స్త్రీ శక్తి పథకాలన్ని ఆగస్టు 15న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జెండా ఊపి ప్రారంభించనుండగా ఆయా జిల్లాల్లో మంత్రులు ప్రారంభిస్తారు. అయితే రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై ప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల చేసింది.'స్త్రీ శక్తి' పేరిట ఈ నెల 15 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. - మిగతా 2 లో

## దాడులు దౌర్జన్యాలే.. వారి డీఎన్ఏ

- దాడులు, దౌర్జన్యాలు, వినాశనాలు, అవినీతి వైసీపీ డీఎన్ఏలోనే ఉందని హోం మంత్రి వంగలపూడి అనిత తీవ్ర ఆరోపణలు చేశారు
- పులివెందులలో వైసీ పీకి ఓటమి భయం పట్టుకుందన్నారు హోం మంత్రి అనిత
- పులివెందులలో ఏదో జరుగుతుందని ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని హోం మంత్రి ఆరోపించారు
- ఎక్కడా ఎటువంటి అవకతవకలు జరగకుండా ఉండటానికి ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారమే పోలీసులు పోలింగ్ బూత్‌లను మారుస్తున్నారని తెలిపారు



దాడులు, దౌర్జన్యాలు, వినాశనాలు, అవినీతి వైసీపీ డీఎన్ఏలోనే ఉందని హోం మంత్రి వంగలపూడి అనిత తీవ్ర ఆరోపణలు చేశారు. ఆమె సచివాలయంలో విలేకరులతో మాట్లాడుతూ పులివెందులలో వైసీ పీకి ఓటమి భయం పట్టుకుందన్నారు. జగన్ ఓడిపోగానే ఆరోజు ఈవీఎంల తప్పు అని చెప్పాడని గుర్తు చేశారు. గతంలో ముఖ్యమంత్రిగా పనిచేసిన ఆయనకు ఎలక్షన్ కమిషన్ ఏవిధంగా పని చేస్తుందనే విషయం సైతం క్లారిటీ లేదన్నారు. పులివెందులలో ఏదో జరుగుతుందని ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా కడప జిల్లాలో జడ్పీటీసీ ఎన్నిక ప్రక్రియ ప్రశాంతంగా జరుగుతున్నాయని తెలిపారు. విలువలు పాటించని జగన్ విలు వలు గురించి - మిగతా 2 లో

### ఏపీ లిక్కర్ స్కామ్

### కీలక ఆధారాలతో రెండో ఛార్జ్ షీట్ దాఖలు చేసిన సిట్




తాజాగా ఏసీబీ కోర్టులో 200 పేజీలతో కూడిన రెండో ఛార్జ్ షీట్ ను దాఖలు

ముగ్గురు నిందితుల పాత్రపై ఆధారాలను పొందుపరిచిన సిట్

ధనుంజయ్ రెడ్డి అడుగడుగునా జోక్యం చేసుకున్నారని వెల్లడి

గత జులై 19న తొలి ఛార్జ్ షీట్ దాఖలు చేసిన సిట్

ముగ్గురి కాల్ డేటా రికార్డు, గూగుల్ టేకౌట్, ల్యాప్ టాప్ లోని వివరాలను ఛార్జ్ షీట్ లో సిట్ అధికారులు పొందుపరిచారు

## లోయలో పడిన భక్తుల వాహనం.. ఏడుగురి మృతి

పుణెలో లోయలో పడిన భక్తుల పికప్ వాహనం

ఘటనాస్థలంలోనే ఏడుగురు మహిళలు మృతి

కుందేశ్వర్ శివాలయానికి వెళ్తుండగా జరిగిన ప్రమాదం

దాదాపు 25 నుంచి 30 అడుగుల లోతైన లోయలోకి దూసుకెళ్లిన వాహనం

ఈ ఘటనలో ఏడుగురు మహిళా భక్తులు దుర్మరణం పాలయ్యారు

దాదాపు 35 మందికి గాయాలు, పలువురి పరిస్థితి విషమం

మృతుల కుటుంబాలకు ప్రధాని మోదీ రూ. 2 లక్షల పరిహారం ప్రకటన




## ఈ ఏడాదిలోనే ఏపీలో నంది అవార్డులు

ఏపీలో చలనచిత్ర పరిశ్రమ అభివృద్ధికి కృషి

నిర్మాతలతో జరిగిన భేటీలో మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చలనచిత్ర పరిశ్రమ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, త్వరలోనే సమగ్రమైన నూతన ఫిల్మ్ పాలసీని తెస్తామని మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు

సినిమా పరిశ్రమ సమస్యలు, 24 విభాగాల అభివృద్ధిపై సీఎం

సెప్టెంబర్ మొదటి లేదా రెండో వారంలో సీఎం, డిప్యూటీ సీఎంలతో సమావేశం ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు

చిత్ర పరిశ్రమ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై సమగ్ర అధ్యయనం చేసి సరైన ప్రతిపాదనలతో రావాలని సూచించారు



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చలనచిత్ర పరిశ్రమ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, త్వరలోనే సమగ్రమైన నూతన ఫిల్మ్ పాలసీని తెస్తామని మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. వెలగపూడి సెక్రటేరియట్ లోని రెండవ బ్లాక్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో ఈ మేరకు మంత్రి కందుల దుర్గేష్ తో సినీ నిర్మాతలు భేటీ అయ్యారు. సినిమా పరిశ్రమకు సంబంధించిన సమస్యలతో

- మిగతా 2 లో

### బెట్టింగ్ యాప్స్ కేసు ఈడీ విచారణకు హాజరైన రానా




పారితోషికం, కమీషన్లపై నటుడిని ప్రశ్నిస్తున్న అధికారులు

ఆగస్టు 11న ఈడీ విచారణకు హాజరుకావాలని సమన్లు , ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ముందు విచారణకు దగ్గుబాటి రానా హాజరయ్యారు

నటులు ప్రకాశ్ రాజ్, విజయ్ దేవరకొండను ఈడీ అధికారులు ఇప్పటికే ప్రశ్నించారు

# సంపాదకీయం

## తెలుగుజాతి వెలుగు రేఖ.. తుర్లపాటి



'అందరినీ ప్రేమించు! అందరినీ పలకరించు! మరల ఈ దారిన వస్తానో, రానో!' రాము, రాబోము. ఈ మహత్తర మానవ జీవిత సందేశాన్ని పాటించడమే మానవ జీవిత ప్రస్థానానికి సాఫల్యం. చివరగా ఒక మాట. నేను ఎప్పుడూ చేప్పే మాటే. 'జాతి, మత, కుల, వర్ణ, వర్గ, స్త్రీ, పురుష విభేదాలకు అతీతమైన, మానవుడు మానవునిపట్ల మానవుడుగా వ్యవహరించే మానవీయ వ్యవస్థ మన లక్ష్యం కావాలి' అని పద్మశ్రీ తుర్లపాటి కుటుంబరావు తన 'నా కలం నా గళం' ఆటో బయోగ్రఫీలో రాసుకున్నారు. మహాత్మాగాంధీ ఆటోగ్రాఫ్ సంపాదించిన తుంటరి తుర్లపాటి... ఐరన్ లేడీ ఇందిరాగాంధీ ఇంటికొచ్చి పరామర్శించేంత గొప్ప వ్యక్తిత్వం... మా జాతిపితకు నోబెల్ ఎందుకివ్వరు అంటూ నిర్వాహకుల్ని నిలదీసిన తెగువ... ఆంధ్ర రాష్ట్ర అవతరణకు అమరజీవి, ఆంధ్రకేసరి త్యాగాలను రికార్డు చేసిన కలం... మహాత్మాగాంధీ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్, తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ, రాజాజీలతో ఉత్తర ప్రత్యుత్తరాలు నడిపిన మహా మేధావి.. బిల్ క్లింటన్‌నూ భారతదేశానికి ఉత్తరం ద్వారా రప్పించిన జనహితుడు. ఉత్తరాలతోనూ ఉద్యమాలను నడిపించిన సత్తా.. నిరసన తెలిపిన చాతుర్యం సొంతం చేసుకున్న తుర్లపాటి కుటుంబరావు తాను నడిచిన దారి నిండా మంచితనం, మానవత్వం మొక్కలు నాటుకుంటూ మహావృక్షాలుగా చేసి వార్తలలో వ్యక్తిగా.. బహుముఖ ప్రజ్ఞాశక్తిగా శాశ్వతత్వం సాధించారు. కలకాలం నిలిచే ఆయన కలం.. తెలుగు భాష ఉన్నంతవరకూ ప్రతిధ్వనించే ఆయన గళం ఒక చరిత్ర. ఏడు దశాబ్దాల పాటు నిర్విరామంగా పాత్రికేయునిగా కొనసాగిన తుర్లపాటి కుటుంబరావు తెలుగుజాతి వెలుగు రేఖ. 14 ఏళ్లకే రచనా వ్యాసంగంలోకి వచ్చి పాత్రికేయుడైన తుర్లపాటి కుటుంబరావు 1933 ఆగస్టు 10న సుందర రామారావు, శేషమాంబ దంపతులకు విజయవాడలో జన్మించారు. విద్యాభ్యాసం గన్నవరం, విజయవాడలలో కొనసాగించారు. నార్ల వేంకటేశ్వరరావు గారికి ఏకలవ్య శిష్యుడు. ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి 'ఆంధ్ర కేసరి' టంగుటూరి ప్రకాశం పంతులు వద్ద కార్యదర్శిగా పనిచేశారు. తుర్లపాటి వంటి ఘనాపాఠీని పరిచయం చేయడానికి భారీ కాన్వాస్ అవసరం. తెలుగు నేలపైనే కాదు, దేశంలోనే కాదు, ప్రపంచంలోనే అరుదైన వ్యక్తి.. ఒక దేశ ప్రధాని కుటుంబంతో నాలుగుతరాలుగా అనుబంధం కొనసాగడం అంటే మాటలా? జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ, సోనియాగాంధీ ఇలా నాలుగు తరాలు మారినా తరగని స్నేహబంధం ఏర్పడింది. ప్రధానమంత్రులు, రాష్ట్రపతులు, ఇప్పటి మన దేశ ప్రధాని నరేంద్ర మోదీ దగ్గర నుంచి మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు వరకు, ఆంధ్రకేసరి టంగుటూరు ప్రకాశం పంతులు నుంచి నవ్యాంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు వరకూ 20 మంది ముఖ్యమంత్రులకు తలలో నాలుకలా వ్యవహరించినా, ఏ రాజకీయ పార్టీకి చెందని అజాతశత్రువు.నాటి ప్రధానమంత్రులు.. కేంద్రంలో కీలక నేతలైన ఇందిరాగాంధీ, మొరార్జీ దేశాయ్, రాజీవ్‌గాంధీ, జగ్జీవన్‌రామ్ లాంటి ఉద్దండుల ఇంగ్లీష్ ఉపన్యాసాలను తెలుగులోకి అనువదించే ఒకే ఒక తెలుగు గళం తుర్లపాటి. ఒకసారి వేదిక ఎక్కి మాట్లాడితే మురిసిపోతాం.. స్వాతంత్ర్యం రాక ముందు నుంచీ, స్వర్ణోత్సవ కాలం ముందు వరకూ 20 వేల ఉపన్యాసాలు ఇచ్చిన 'ఉపన్యాస కేసరి' గురించి కొత్తగా మనం ఏం ఉపన్యసించగలం? 'వార్తల్లోని వ్యక్తి' అనే శీర్షికను తొలుత ఆంధ్రజ్యోతిలో తర్వాత వార్త దినపత్రికలో మొత్తం దాదాపు 50 సంవత్సరాలు కొనసాగించి రికార్డ్ నెలకొల్పారు. ఈ శీర్షిక ద్వారా వికిపీడియాను మించిన కచ్చితమైన సమాచారాన్ని అందించిన 'వార్తల్లోని వ్యక్తి' కుటుంబరావు. దాదాపు 6,000 మంది జీవితచరిత్రలు రాసి, చరిత్ర సృష్టించిన ఆటోబయోగ్రఫీస్ స్పెషలిస్ట్ మన తుర్లపాటి. పద్మశ్రీ అందుకున్న తొలి తెలుగు పాత్రికేయ ఎవరెస్ట్ శిఖరం కుటుంబరావు.. చివరికి సొంతిల్లు కూడా లేదు. మంచితనం, మానవత్వం, నిజాయితీ, నిబద్ధత.. వీటినే ఆయన తరతరాలకు తరగని ఆస్తిగా మురిసిపోయేవారు. పాత్రికేయుడిగా, అనువాదకుడిగా, జీవిత చరిత్రలు రచించిన రచయితగా, ఉపన్యాసకుడిగా, రాజకీయ నేతలకు కార్యదర్శిగా ఏ బాధ్యతనైనా తుర్లపాటి కుటుంబరావు మాత్రమే నిర్వర్తించగలరు అన్న బలమైన ముద్ర వేసుకోగలిగారు. తెలుగు చలనచిత్ర పరిశ్రమ కుటుంబంలో తుర్లపాటి ఇంటిపెద్ద వంటి వారు. ఆంధ్రప్రదేశ్ ఫిల్మ్ ఫ్యాన్స్ అసోసియేషన్‌ను స్థాపించి నటీనటులకు అవార్డులు ఇచ్చి ప్రోత్సహించేవారు. ఆనాడు రాష్ట్ర ప్రభుత్వం 'నంది' అవార్డులు ప్రవేశపెట్టటానికి కుటుంబరావు ఇచ్చిన అవార్డులే ప్రేరణ. అక్కినేని నాగేశ్వరరావుకి 1957లో 'నటసామ్రాట్' బిరుదుని, హీరో కృష్ణకి 'సూపర్ స్టార్' బిరుదుని ఇచ్చింది కుటుంబరావే. నేషనల్ ఫిల్మ్ సెన్సార్ బోర్డ్ మెంబర్‌గా, నంది అవార్డ్స్ కమిటీ సభ్యుడిగా, 'జ్యోతిచిత్ర' ఎడిటర్‌గా, నేషనల్ ఫిల్మ్ అడ్వైజర్‌గా వివిధ హోదాలలో పనిచేశారు.తుర్లపాటి బహుముఖ ప్రతిభకు 'ఉపన్యాస కేసరి', 'దశ సహస్ర సభా కేసరి' అనే బిరుదులుబీ ఆంధ్రా యూనివర్సిటీ వారి 'కళా ప్రపూర్ణ', తొలి తెలుగు ప్రధాని పీవీ నరసింహారావు చేతుల మీదుగా 'నేషనల్ సిటిజన్స్' అవార్డ్, ముట్నూరి కృష్ణారావు ఉత్తమ జర్నలిస్ట్ అవార్డ్, అమెరికన్ బయోగ్రాఫికల్ ఇన్‌స్టిట్యూట్ ద్వారా 'ఇంటర్నేషనల్ మాన్ ఆఫ్ ద ఇయర్' అవార్డులు వరించాయి. 2002లో అప్పటి రాష్ట్రపతి కె.ఆర్. నారాయణన్ చేతుల మీదుగా ప్రతిష్ఠాత్మక 'పద్మశ్రీ' అందుకున్న ఏకైక తెలుగు జర్నలిస్ట్ తుర్లపాటి కుటుంబరావు కలం నుంచి జాలువారిన రచనలు కలకాలం నిలిచే ఉంటాయి. ఆయన గళం తెలుగు భాష ఉన్నంతవరకూ ప్రతిధ్వనిస్తూనే ఉంటుంది. ఆయనకు జననమే కానీ మరణం లేదు. తుర్లపాటి జీవించు ప్రజల నాలుకల యందు.. తుర్లపాటి కుటుంబరావు జీవితచరిత్ర భావితరాలకు అందేలా పునర్ముద్రించాలని, ఆయన పేరుతో ఉత్తమ జర్నలిస్టు అవార్డులు ఇవ్వాలని ఒక జర్నలిస్టుగా ఆయన జయంతి సందర్భంగా ప్రభుత్వాన్ని వినమ్రంగా కోరుతున్నాను.

# ఫ్రీ బస్.. మార్గదర్శకాలు ఇవే

**మొదటిపేజీ తరువాయి –** కాగా ఏపీఎస్ఆర్టీసీలో ఉన్న 5 కేటగిరీలకు చెందిన బస్సుల్లో ఈ సౌకర్యాన్ని అందించబోతున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. వాటిల్లో పల్లె వెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మాత్రమే ఉచితంగా ప్రయాణించడానికి అవకాశం కల్పించారు. మహిళలతో పాటు బాలికలు, ట్రాన్స్ జెండర్లు కూడా తగిన గుర్తింపు కార్డు చూపించి ఉచిత ప్రయాణం చేయొచ్చు.అదే సమయంలో తిరుమల-తిరుపతి మధ్య తిరిగే సప్తగిరి బస్సుల్లో మాత్రం ఉచిత ప్రయాణం వర్తించదు. ఐదు కేటగిరీల్లో ఉచిత ప్రయాణాన్ని కల్పిస్తున్నట్టు తెలిపింది. ఎక్స్ ప్రెస్, మెట్రో ఎక్స్ ప్రెస్, సిటీ ఆర్డినరీ, పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నట్టు చెప్పింది. ఇక ఏపీఎస్ఆర్టీసీకి చెందిన ఇతన క్యాటగిరిలకు చెందిన సప్తగిరి ఎక్స్ ప్రెస్, అల్ట్రా డీలక్స్, సూపర్ లగ్జరీ, స్టార్ లైనర్, ఏసీ బస్సులకు 'స్త్రీ శక్తి' పథకం వర్తించదు.ఇక 'స్త్రీ శక్తి' పథకం ఈ నెల 15 నుంచి అమల్లోకి రానుండడంతో బస్సుల్లో రద్దీ పెరిగే అవకాశం ఉంది. దీంతో అవాంఛనీయ ఘటనలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. అన్ని బస్సుల్లో సీసీ కెమెరాలు, కండక్టర్లకు బాడీ ఓర్న్ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించింది. అన్ని బస్టాండ్లలో మౌలిక సదుపాయాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ ఎండీని ఆదేశిస్తూ.. రవాణాశాఖ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే ఉత్తర్వులు జారీ చేశారు.

# ఏపీ లిక్కర్ స్కామ్... కీలక ఆధారాలతో రెండో ఛార్జ్ షీట్ దాఖలు చేసిన సిట్



**మొదటిపేజీ తరువాయి –** ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో సిట్ దూకుడు పెంచింది. తాజాగా ఏసీబీ కోర్టులో 200 పేజీలతో కూడిన రెండో ఛార్జ్ షీట్ ను దాఖలు చేసింది. ఈ ఛార్జ్ షీట్ లో ముగ్గురు నిందితుల పాత్రపై కీలక ఆధారాలను సిట్ పొందుపరిచింది. బాలాజీ గోవిందప్ప, ఐఏఎస్ ధనుంజయ్ రెడ్డి, ఓఎస్డీ కృష్ణమోహన్ రెడ్డి పాత్రలను వివరించింది.ఈ ముగ్గురి కాల్ డేటా రికార్డు, గూగుల్ టేకౌట్, ల్యాప్ టాప్ లోని వివరాలను ఛార్జ్ షీట్ లో సిట్ అధికారులు పొందుపరిచారు. లిక్కర్ పాలసీ రూపకల్పనలో ధనుంజయ్ రెడ్డి అడుగడుగునా జోక్యం చేసుకున్నారని తెలిపారు. ముడుపులు ఎవరెవరి వద్ద నుంచి ఎంత తీసుకున్నారు? ఎవరెవరికి ఎంత చేరింది? అనే వివరాలను కూడా పేర్కొన్నారు. విజయసాయిరెడ్డి, మిథున్ రెడ్డిలతో ఈ ముగ్గురు ఫోన్ లో మాట్లాడిన వివరాలను కూడా సేకరించినట్టు తెలిపారు.లిక్కర్ సిండికేట్ సమావేశాలకు ధనుంజయ్ రెడ్డి పలుమార్లు హాజరయినట్టు గూగుల్ టేకౌట్ సాక్ష్యాలను అటాచ్ చేశారు. బినామీ పేర్లతో పెట్టుబడులు కూడా పెట్టారని సిట్ అధికారులు తేల్చారు. గత జులై 19న 305 పేజీలతో సిట్ అధికారులు తొలి ఛార్జ్ షీట్ దాఖలు చేసిన విషయం తెలిసిందే.

# దాడులు దౌర్జన్యాలే.. వారి డీఎన్ఏ



**మొదటిపేజీ తరువాయి –** మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. గతంలో పులివెందులలో ఎప్పుడు ఏకగ్రీవంగా జరిగేవి, ప్రశాంతంగా జరగకుండా గతంలో భయపెట్టి ఏకగ్రీవం చేసుకున్నారని, ఈనాడు ప్రజాస్వామ్య బద్ధంగా ఉప ఎన్నికలు జరుగు తున్నా యని తెలిపారు. తల్లి, చెల్లి ఆస్తుల కోసం కోర్టుకెక్కిన వ్యక్తి జగన్ అని ఆరోపించారు. పులివెందులలో ఓడిపోతామనే భయంతో నిందలు వేస్తున్నారన్నారు. హెల్ప్ డెస్క్, ఓటర్లకి వెహికల్స్ ఉంచడం, పోలీస్ బందోబస్త్ నిర్వహించటం జరుగుతుందన్నారు.పులివెందుల ఎలక్షన్‌లో అవినాశ్‌రెడ్డి, జగన్ అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని అన్నారు. పచ్చ కామెర్ల వారికి లోకమంతా పచ్చగానే కనిపిస్తున్న మాదిరి జగన్‌కి అలాగే కనిపిస్తాయని అన్నారు. ఒక్క పులివెందులలోనే 11నామినేషన్లు వచ్చాయని తెలిపారు. ఎక్కడ అవకతవకలు జరగకుండా ఎలక్షన్ కమిషన్ ఆధ్వర్యంలో ఉప ఎన్నికలు సజావుగా జరుగుతాయని తెలిపారు. దొంగ ఓట్ల ను తెచ్చేది, ఓటర్లను బయపెట్టేది, రీసైక్లింగ్ కు పాల్పడేది వైసీపీ.. అని అన్నారు. ఎక్క డా ఎటువంటి అవకత వకలు జరగకుండా ఉండటానికి ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారమే పోలీసులు పోలింగ్ బూత్‌లను మారుస్తున్నారని తెలిపారు. పట్టభద్రుల ఎన్నిక ల సమయంలో 10వ తరగతి విద్యార్థులతో ఓట్లు వేయించిన ఘన త గత ప్రభుత్వానిదేనన్నారు. రాఖీ పండగ రోజు వైసీపీ అధినేతకు కనీసం ఒక్క చెల్లి సైతం రాఖీ కట్టలేదు ఎందుకని పేర్కొన్నారు. సీఎంగా పనిచేసిన జగన్ కు , ఎంపీగా పని చేసిన అవినాశ్ కు ఎన్నికల సంఘం విధులు తెలియదా అని ప్రశ్నించారు. జగన్ ముఖ్యమంత్రి గా ఉన్న సమయంలో నామినేషన్లను సైతం వేయకుండా అడ్డుకుని చించి వేసిన చరిత్ర వారిదన్నారు. తమ ప్రభుత్వం లో పులివెందులలో తొలిసారి 11 నామినేషన్లు పడ్డాయంటే కూటమి ప్రభుత్వం ఎంత పార దర్శకంగా ఉందో అర్థం అవుతుందని తెలిపారు. పులివెందులలో వైసీపీ ఓడి పోతుంది కాబట్టి అంత హడావుడి చేస్తోందన్నారు.

# ఈ ఏడాదిలోనే ఏపీలో నంది అవార్డులు

**మొదటిపేజీ తరువాయి –** రూపొందించిన డాక్యుమెంట్ ని నిర్మాతలు మంత్రి కందుల దుర్గేష్ కు అందించారు. సినిమా పరిశ్రమ సమస్యలు, 24 విభాగాల అభివృద్ధిపై సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లతో సమావేశం ఏర్పాటు చేయాల్సిందిగా మంత్రి దుర్గేష్ ను నిర్మాతలు అభ్యర్థించారు. ఈ సందర్భంగా సిని మా షూటింగ్ లు, కొత్త సినిమా విడుదల, నూతన ఫిల్మ్ పాలసీ తదితర అంశాలపై చర్చించారు. అనంతరం సెప్టెంబర్ మొదటి లేదా రెండో వారంలో సీఎం, డిప్యూటీ సీఎంలతో సమావేశం ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభు త్వం తరఫున ఏ సహకారం కావాలని కోరుకుంటున్నారు.చిత్ర పరిశ్రమ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై సమగ్ర అధ్యయనం చేసి సరైన ప్రతిపాదనలతో రావాలని సూచించారు.ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ తెలుగు సినిమా పరిశ్రమ అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం అందిస్తున్న సహకారం, చేస్తున్న కృషిని సినీ నిర్మాతలు అభినందించిందని మంత్రి దుర్గేష్ తెలిపారు. రాష్ట్రంలో తెలుగు చలనచిత్ర పరిశ్రమ అభివృద్ధికి సంబంధించిన అంశాలపై చర్చించామన్నారు. రాష్ట్రంలో స్టూడియోల నిర్మాణం, డబ్బింగ్ థియేటర్లు, రీ రికార్డింగ్ థియేటర్లు తదితర మౌలిక సదుపాయాల ఏర్పాటు అంశంలో ముందుకు వస్తే ప్రభుత్వ సహకారం అందిస్తామన్నారు. ఈ అంశంపై త్వరలోనే ఒక సమావేశం ఏర్పాటుకు చేసి నిర్ణయం తీసుకుంటామన్నారు. నిర్మాతలు సూచించిన సలహాలు, సూచనలు సీఎం, డిప్యూటీ సీఎం ల దృష్టికి తీసుకెళ్లడానికి ఈ సమావేశం తొలి మెట్టుగా భావిస్తున్నామన్నారు. నంది అవార్డులు, నంది నాటకోత్సవాల విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్పష్టమైన నిర్ణయం తీసుకున్నారని, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పష్టమైన సూచనలు చేశారని మంత్రి దుర్గేష్ తెలిపారు. ఈ ఏడాది నంది అవార్డులు తప్పకుండా ఇస్తామని స్పష్టం చేశారు. ఏ విధానంలో నంది అవార్డుల కార్యక్రమం నిర్వహిస్తే చిత్ర పరిశ్రమకు ఉపయోగపడుతుందో ఆ తరహా ఆలోచన చేసి నిర్ణయం తీసుకోవాలని నిర్మాతలకు సూచించారు. తదుపరి సమా వేశంలో నంది అవార్డుల విషయంపై స్పష్టత వస్తుందన్నారు. ఇరు రాష్ట్రాలకు తెలుగు సినిమా ఒక్కటే అన్నారు. ఉత్తమ చిత్రం ఎక్కడైనా ఉత్తమంగానే నిలబడుతుందని అన్నారు. నంది అవార్డుల ఎంపిక ఇరు రాష్ట్రాలు కలసి చేయాలా, విడివిడిగా చేయాలనే అంశంపై నిర్మాతలు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేశారని తెలిపారు. ఈ అంశాన్ని సీఎం, డిప్యూటీ సీఎం ల దృష్టికి తీసుకువెళ్తానన్నారు. సినిమా రూపకల్పన, విధి విధానాల విషయంలో బడ్జెట్ ను ప్రాతిపదికగా తీసుకొని ఏయే సినిమాలకు ప్రభుత్వం తరఫున ఏ రకమైన సాయం అందించాలనే అంశంపై చర్చించామన్నారు. త్వరలోనే ఈ అంశంపై తగు నిర్ణయం తీసుకుంటామని నిర్మాతలకు మంత్రి దుర్గేష్ స్పష్టమైన వివరణ ఇచ్చారు.

# లోయలో పడిన భక్తుల వాహనం.. ఏడుగురి మృతి

**మొదటిపేజీ తరువాయి –** మహారాష్ట్రలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. భక్తులతో వెళ్తున్న ఒక పికప్ ట్రక్కు అదుపుతప్పి లోయలో పడటంతో ఏడుగురు మహిళలు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఈ దుర్ఘటనలో చిన్నారులతో సహా పలువురు తీవ్రంగా గాయపడ్డారు.వివరాల్లోకి వెళితే.. పుణె జిల్లాలోని ఖేడ్ తాలూకా పరిధిలో ఉన్న పాపల్‌వాడి గ్రామానికి చెందిన పలువురు భక్తులు కుందేశ్వర్ శివాలయంలో దర్శనం కోసం పికప్ ట్రక్కులో బయలుదేరారు. ఘాట్ రోడ్డులో ప్రయాణిస్తుండగా వాహనం అకస్మాత్తుగా అదుపుతప్పి బోల్తా పడింది. అనంతరం దాదాపు 25 నుంచి 30 అడుగుల లోతైన లోయలోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో ఏడుగురు మహిళా భక్తులు దుర్మరణం పాలయ్యారు.ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. సమాచారం అందుకున్న పోలీసులు, అత్యవసర సేవల బృందాలు అక్కడకు చేరుకుని క్షతగాత్రులను పైత్‌లోని గ్రామీణ ఆసుపత్రితో పాటు సమీపంలోని ఇతర వైద్యశాలలకు తరలించాయి. ఈ ప్రమాదంలో సుమారు 25 నుంచి 35 మంది వరకు గాయపడినట్లు పింప్రి-చించ్‌వాడ్ డీసీపీ శివాజీ పవార్ తెలిపారు. గాయపడిన వారిలో మహిళలు, చిన్నారులు ఉన్నారని, కొందరి పరిస్థితి విషమంగా ఉందని ఆయన వివరించారు.

**ప్రధాని మోదీ దిగ్భ్రాంతి, పరిహారం ప్రకటన**

పుణె ప్రమాదంపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ మేరకు ప్రధాని కార్యాలయం (పీఎంఓ) ఒక ప్రకటన విడుదల చేసింది. ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధి (పీఎంఎన్ఆర్ఎఫ్) నుంచి మృతుల కుటుంబాలకు రూ. 2 లక్షల చొప్పున, గాయపడిన వారికి రూ. 50 వేల చొప్పున ఎక్స్ గ్రేషియా అందిస్తామని ప్రకటించారు. ఈ ఘటనపై ఖేడ్ పోలీసులు కేసు నమోదు చేసి, ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు.

# 'దేశ భద్రత కోసం ఎలాంటి చర్యలకైనా వెనుకాడబోం'

**మొదటిపేజీ తరువాయి –** ఇలాంటి అణు బెదిరింపులకు భారత్ భయపడదు. దేశ భద్రత కోసం ఎలాంటి చర్యలకైనా వెనుకాడబోం"అంతకుముందు కేంద్ర ప్రభుత్వంలోని ఉన్నత స్థాయి వర్గాలు కూడా ఈ వ్యాఖ్యలపై స్పందించాయి. "పాక్ మిలిటరీకి అమెరికా మద్దతిచ్చినప్పుడల్లా వారు తమ నిజస్వరూపాన్ని బయటపెడుతూనే ఉంటారు. పాకిస్థాన్?లో ప్రజాస్వామ్యం లేదని దీన్ని బట్టి చూస్తే తెలుస్తోంది. ఆ దేశాన్ని సైన్యమే నియంత్రిస్తోంది. పాక్ వద్ద ఉన్న అణ్వాయుధాలు ఉగ్రవాదుల చేతుల్లోకి వెళ్లే ప్రమాదం ఉంది. అదే జరిగితే ఈ ప్రాంతంతో పాటు ప్రపంచం మొత్తానికి ముప్పు ఎదురైనట్లే" అని భారత ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.అమెరికాలోని ఫ్లోరిడాలో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడిన మునీర్, భారత్‌పై మరోసారి నోరుపారేసుకున్నారు. తమది అణ్వాయుధ సామర్థ్యం కలిగిన దేశమని, ఒకవేళ భవిష్యత్తులో భారత్ నుంచి తమ అస్థిత్వానికి ముప్పు ఎదురైతే తమతో పాటు సగం ప్రపంచాన్ని నాశనం చేస్తామంటూ ప్రేలాపనలు చేశారు. సింధూ నదిపై భారత్ డ్యామ్‌లు నిర్మించే వరకు మేం ఎదురుచూస్తామని, ఆ తర్వాత వారు కట్టే ఆనకట్టలను 10 క్షిపణులతో పేల్చేస్తామని అన్నారు.కాగా మునీర్ అమెరికా పర్యటనకు వెళ్లడం గత రెండు నెలల్లో ఇది రెండోసారి. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ తర్వాత అగ్రరాజ్య అధ్యక్షుడు డొనాల్డ్? ట్రంప్ ఇచ్చిన విందులో పాక్ ఆర్మీ చీఫ్ పాల్గొన్నారు. ఆ సమయంలో అమెరికా అధ్యక్షుడికి నోబెల్ బహుమతి ఇవ్వాలని అధికారికంగా ప్రతిపాదన చేశారు. అనంతరం తాజాగా భారత్‌పై ట్రంప్ సుంకాల భారం మోపుతున్న వేళ మునీర్ అమెరికాలో పర్యటిస్తుండటం చర్చనీయాంశంగా మారింది. మరోవైపు, పాక్ తదుపరి అధ్యక్ష పదవి రేసులో మునీర్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది.

# బెట్టింగ్ యాప్స్ కేసు ఈడీ విచారణకు హాజరైన రానా

**మొదటిపేజీ తరువాయి –** సినీ నటుడు రానా దగ్గుబాటి సోమవారం ఈడీ విచారణకు హాజరయ్యారు. నిషేధిత బెట్టింగ్ యాప్‌లకు ప్రచారం చేసిన వ్యవహారంలో విచారణకు రావాలని ఇటీవల ఈడీ సమన్లు జారీ చేసింది. ఈ నేపథ్యంలో ఆయన ఈడీ కార్యాలయానికి వెళ్లారు. బెట్టింగ్ యాప్‌ల నుంచి తీసుకున్న పారితోషికం, కమీషన్లపై నటుడిని అధికారులు ప్రశ్నిస్తున్నారు.బెట్టింగ్ యాప్ కేసులో గతంలో విచారణకు రావాలని ఈడీ నోటీసులు ఇచ్చినప్పటికీ ముందస్తు బిజీ షెడ్యూల్ కారణంగా రానా కొంత సమయం కోరారు. ఇందుకు దర్యాప్తు సంస్థ అంగీకరించి, ఆగస్టు 11న హాజరుకావాలని సమన్లు ఇచ్చింది. దాంతో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ముందు విచారణకు హాజరయ్యారు. ఈ కేసులో నటులు ప్రకాశ్ రాజ్, విజయ్ దేవరకొండను ఈడీ అధికారులు ఇప్పటికే ప్రశ్నించారు. ప్రకాశ్ రాజ్‌ను 6 గంటలు, విజయ్ దేవరకొండను 4 గంటల పాటు విచారించారు. ఇక ఈ నెల 13న విచారణకు రావాలని మంచు లక్ష్మీకి ఈడీ అధికారులు నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే.

# రాహుల్ గాంధీ అరెస్ట్.. ఢిల్లీలో హైటెన్షన్

**మొదటిపేజీ తరువాయి –** పార్లమెంట్ భవనం నుంచి ఎన్నికల సంఘం కార్యాలయానికి ర్యాలీగా బయలుదేరిన కూటమి ఎంపీలను పోలీసులు అడ్డుకున్నారు. లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే, సమాజ్ వాదీ పార్టీ చీఫ్ అఖిలేశ్ యాదవ్ సహా పలువురు కీలక నేతలను అరెస్టు చేశారు. ప్రత్యేక బస్సుల్లో వారిని పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ అరెస్టుల నేపథ్యంలో ఢిల్లీలో హైటెన్షన్ నెలకొంది.లోక్ సభ ఎన్నికల్లో అవకతవకలు జరిగాయని ఇండియా కూటమి నేతలు ఆరోపిస్తున్న విషయం తెలిసిందే. ఈ అవకతవకలపై చర్యలు తీసుకోవాలంటూ ఎన్నికల సంఘాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల సంఘంపై ఒత్తిడి పెంచేందుకు విపక్ష కూటమి ఎంపీలంతా ర్యాలీ చేపట్టారు. పార్లమెంట్ నుంచి ఎన్నికల సంఘం కార్యాలయానికి మార్చ్ నిర్వహించేందుకు తలపెట్టగా అనుమతి లేదంటూ పోలీసులు అడ్డుకున్నారు.సంసద్ మార్గ్‌ను బ్లాక్ చేశారు. భేటీకి 30 మందికి అనుమతిస్తామని ఎన్నికల సంఘం ప్రకటించగా.. అందరం కలిసే వెళతామని ఇండియా కూటమి ఎంపీలు పట్టుబట్టారు. పోలీసులు అడ్డుగా పెట్టిన బారికేడ్లు ఎక్కి అవతలకు దూకి రోడ్డుపై బైఠాయించారు. దీంతో ఇండియా కూటమి ఎంపీలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# సీఎల్పీగా ఉన్న తాను సీఎం పదవిని ఆశించానన్న భట్టి



**మొదటిపేజీ తరువాయి –** పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, రేణుకా చౌదరిలతో తనకు ఎలాంటి విభేదాలు లేవని చెప్పారు. గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుకు ఎలా కట్టాలో ఏపీ ప్రభుత్వానికి తెలిస్తే... ఆ ప్రాజెక్టును ఎలా ఆపాలో తమకు తెలుసని భట్టి అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై నివేదికను అసెంబ్లీలో పెడతామని... అవినీతికి పాల్పడిన వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవాలో అసెంబ్లీ నిర్ణయిస్తుందని చెప్పారు.

# టాలీవుడ్‌లో ఆగిన సినిమా షూటింగులు.. ప్రభుత్వానికి చేరిన వివాదం

**మొదటిపేజీ తరువాయి –** ఈ విషయంపై దృష్టి సారించి, నిర్మాతల ప్రతినిధులతో చర్చలు జరిపారు.తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీ ఎంప్లాయీస్ ఫెడరేషన్ 30 శాతం వేతనాల పెంపు డిమాండ్‌తో సమ్మెకు దిగడంతో గత కొన్ని రోజులుగా సినిమా చిత్రీకరణలు పూర్తిగా ఆగిపోయాయి. ఈ నేపథ్యంలో, తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ దిల్ రాజు, ప్రముఖ నిర్మాత జెమిని కిరణ్, సుప్రియ, రాష్ట్ర హోం శాఖ కార్యదర్శి రవి గుప్తా తదితరులు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డితో హైదరాబాద్‌లో సమావేశమయ్యారు. సమ్మెకు దారితీసిన పరిస్థితులను, పరిశ్రమ ఎదుర్కొంటున్న ఇబ్బందులను వారు మంత్రికి వివరించారు. కార్మికుల జీవన వ్యయాన్ని అర్థం చేసుకున్నామని, అయితే చర్చల ద్వారా సహేతుకమైన పరిష్కారం కనుగొనాలని మంత్రి సూచించారు.జీవన వ్యయం పెరిగినందున తమ వేతనాలను 30 శాతం పెంచాలని ఫెడరేషన్ డిమాండ్ చేస్తుండగా, ఈ ప్రతిపాదన చిన్న, మధ్య తరహా చిత్రాలకు తీవ్ర భారంగా మారుతుందని నిర్మాతలు వాదిస్తున్నారు. థియేటర్లకు ప్రేక్షకుల రాక తగ్గడం, ఓటీటీ డీల్స్ బలహీనపడటం వంటి కారణాలను వారు ముందుకు తెస్తున్నారు. ప్రస్తుతం ఇరు పక్షాల మధ్య చర్చలు కొనసాగుతుండటంతో, ఈ సమ్మెకు త్వరలోనే ఒక పరిష్కారం లభిస్తుందని పరిశ్రమ వర్గాలు ఆశిస్తున్నాయి.

# రేవంత్ ప్రభుత్వంపై కోమటిరెడ్డి మరో సంచలనం!



**మొదటిపేజీ తరువాయి –** తెలంగాణ కాంగ్రెస్ లో కొత్త సమీకరణాలు తెర మీదకు వస్తున్నాయి. కాంగ్రెస్ నేతల వ్యాఖ్యలు పార్టీలో రోజు రోజుకీ పెరు గుతున్నాయి. సొంత పార్టీ ఎమ్మెల్యేల తీరు పైన పార్టీ నాయకత్వం ఆగ్రహం గా ఉంది. మంత్రి పదవి ఆశించి భంగపడిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మరోసారి పరోక్ష వ్యాఖ్యలు చేసారు. తాజాగా ఈ అంశం పైన డిప్యూటీ సీఎం మల్లు భట్టి స్పందించారు. ఇప్పుడు రాజగోపాల్ రెడ్డి చేసిన ట్వీట్ వైరల్ అవుతోంది. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి బీజేపీ నుంచి కాంగ్రెస్ లో చేరే సమయంలో పార్టీ నాయకత్వం ఆయన కు మంత్రి పదవి పైన హామీ ఇచ్చింది. కొద్ది నెలల క్రితం జరిగిన మంత్రివర్గ విస్తరణలో అవకాశం దక్కలేదు. ఆ తరువాత నుంచి రాజగోపాల్ రెడ్డి తనకు ఇచ్చిన మంత్రి పదవి హామీ.. విస్మరణ గురించి ప్రస్తావన చేస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ పైనా పరోక్ష వ్యాఖ్యలు కొనసాగిస్తున్నారు.మరో పదేళ్లు తానే సీఎం అంటూ రేవంత్ ఓ సమావేశంలో వ్యాఖ్యానించగా.. కాంగ్రెస్ లో ఇది కూదరదంటూ కౌంటర్ ఇచ్చారు. సోషల్ మీడియా జర్నలిస్ట్ లపై రేవంత్ ఫైర్ అయితే.. ఇది సరైన విధానం కాదని రాజగోపాల్ రెడ్డి సోషల్ మీడియాలో పోస్టు చేసారు. ఇక.. తాజాగా డిప్యూటీ సీఎం భట్టి ఒక ఇంటర్వ్యూలో రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి పైన స్పందించారు. దీనికి రాజగోపాల్ రెడ్డి రియాక్ట్ అయ్యారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. "కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నాకు మంత్రి పదవి ఇస్తామన్న హామీని అమలు చేయకుండా రాష్ట్ర ముఖ్య నేతలు అడ్డుకుంటూ, అవమానిస్తున్న వాస్తవాన్ని మీడియా ద్వారా ప్రజలకు వివరించిన మీకు ధన్యవాదాలు. నాకు మంత్రి పదవి ముఖ్యం కాదు. ప్రజలు తమకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ సర్కారు అమలు చేయాలని, అవినీతి రహిత పాలన అందించాలని కోరుతున్నారు.తెలంగాణ సమాజ ఆకాంక్షలను నెరవేర్చేలా కాంగ్రెస్ ప్రభుత్వ పాలన ఉండాలని ఆశిస్తున్నాను.." అంటూ చేసిన ట్వీట్ ఇప్పుడు పార్టీ శ్రేణుల్లో వైరల్ గా మారుతోంది. అటు రాజగోపాల్ రెడ్డి తో క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ మల్లు రవి సంప్రదింపు లు చేస్తున్నారు. దీంతో.. రాజగోపాల్ రెడ్డి పైన ఎలాంటి నిర్ణయం వస్తుందనేది ఉత్కంఠగా మారుతోంది.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
మంగళవారం 12 - 08 - 2025

## సింగరేణి రికార్డు లాభాలు



సింగరేణి సంస్థ లాభాల్లో దూసుకెళుతున్నది. అద్భుతమైన ప్రదర్శనను కనబరుస్తూ ఈ ఏడాది మొదటి అర్ధభాగంలోనే అధనంగా వెయ్యికోట్లకు పైగా లాభాలు గడించినట్టు సింగరేణి సంస్థ సీఎండీ ఎన్ బలరాం తెలిపారు. ఏప్రిల్ నుంచి అక్టోబర్ మధ్యకాలానికిగాను పన్ను చెల్లింపులకు ముందు రూ. 4 వేల కోట్ల స్థూల లాభాన్ని ఆర్జించినట్టు పేర్కొన్నారు. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో ఆర్జించిన రూ.2,932 కోట్లతో పోలిస్తే 36 శాతం అధికమని చెప్పారు. అలాగే గడిచిన ఆరు నెలల్లో బొగ్గు అమ్మకాల ద్వారా రూ.17,152 కోట్లు, విద్యుత్తు విక్రయాల ద్వారా రూ.2,286 కోట్ల ఆదాయం సమకూరినట్లు తెలిపారు.

## నిన్నటి వరకు ఆ కంపెనీలో నెల జీతగాళ్లు- నేటి నుంచి కోటీశ్వరులు- ఎలా అంటే?




దలాల్ స్ట్రీట్?లో స్విగ్గీ గ్రాండ్ ఎంట్రీ – ఏకంగా 500 మందిని కోటీశ్వరులను చేసిన ప్రముఖ ఫుడ్ డెలివరీ, క్విక్ కామర్స్ సంస్థ స్విగ్గీ దలాల్ స్ట్రీట్?లో గ్రాండ్?గా ఎంట్రీ ఇచ్చింది. అంతేకాదు దాదాపు 500 మంది స్విగ్గీ ఉద్యోగులను ఏకంగా కోటీశ్వరులను చేసింది. ఇలా కరోడ్ పతి అయిన వారిలో ప్రస్తుతం స్విగ్గీలో పనిచేస్తున్న ఉద్యోగులతోపాటు, మాజీలు కూడా ఉన్నారు. స్విగ్గీ తమ ఉద్యోగుల కోసం ప్రత్యేకంగా 'ఎంప్లాయిస్? స్టాక్ ఆప్షన్ ప్లాన్?' తీసుకువచ్చింది. దీని మొత్తం విలువ రూ.9,000 కోట్లుగా ఉంది. దీనిలో స్విగ్గీలో పనిచేస్తున్న దాదాపు 5000 మంది సిబ్బందికి వాటాలు ఉన్నాయి. స్విగ్గీ ఐపీఓ ఇష్యూ ధర రూ.371 – రూ.390గా ఉంది. కానీ బుధవారం ఎన్?ఎస్?ఈలో స్విగ్గీ షేర్లు ఇష్యూ ధర రూ.390 కంటే, దాదాపు 8 శాతం ప్రీమియంతో లిస్ట్ అయ్యాయి. అంటే సిగ్గీ షేర్లు మార్కెట్లో రూ.420 వద్ద లిస్ట్ అయ్యాయి. అలాగే బీఎస్?ఈలో స్విగ్గీ ఇష్యూ ధర కంటే 5.64 శాతం ఎగబాకి రూ.412 వద్ద లిస్ట్ అయ్యింది. తరువాత ఆ లాభం 7.67 శాతం పెరిగి రూ.419.95కు చేరింది. దీనితో తమ ఉద్యోగుల షేర్లు విలువ అమాంతం పెరిగింది. దీనితో దాదాపు 500 మంది ఉద్యోగుల దగ్గర ఉన్న షేర్ల విలువ రూ.2 కోట్ల వరకు పెరిగింది. అంతేకాదు ఈ బంపర్ లిస్టింగ్? ద్వారా 5000 మంది స్విగ్గీ ఉద్యోగుల వద్ద షేర్ల విలువ ఏకంగా రూ.9,000 కోట్లకు పెరిగింది.

### ఐపీఓ డీటైల్స్ ఇవే!

స్విగ్గీ ఐపీఓ సబ్‌స్క్రిప్షన్ నవంబర్ 8న ముగిసింది. షేర్ ధరల శ్రేణిని రూ.371–390గా కంపెనీ నిర్ణయించింది. ఇందులో తాజా షేర్ల జారీ ద్వారా రూ.4,499 కోట్లు, ఆఫర్ ఫర్ సేల్ ద్వారా రూ.6,828 కోట్లు సమీకరించింది. వాస్తవానికి రూ.11,327 కోట్ల విలువైన ఈ ఐపీఓ మొత్తం 3.599 రెట్ల వరకు సబ్‌స్క్రిప్షన్ పొందింది. 16 కోట్ల షేర్లకు గానూ 57.53 కోట్ల షేర్లకు బిడ్లు దాఖలయ్యాయి. క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ బయ్యర్ల కోటా 6.02 రెట్లు సబ్‌స్క్రైబ్ అవ్వగా, రిటైల్ ఇన్వెస్టర్లు 1.14 రెట్ల వరకు సబ్‌స్క్రైబ్? చేశారు. ఇక నాన్ ఇన్‌స్టిట్యూషనల్ కోటా 41 శాతం మాత్రమే సబ్‌స్క్రిప్షన్ అందుకుంది. కాగా స్విగ్గీ ఇప్పటికే రూ.5,085 కోట్లను యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి సమీకరించింది. స్విగ్గీ ఈ ఇష్యూ ద్వారా వచ్చిన ఆదాయాన్ని టెక్నాలజీ, క్లౌడ్? ఇన్?ఫ్రాస్ట్రక్చర్?లో పెట్టుబడులకు, బ్రాండ్ మార్కెటింగ్?, బిజినెస్ ప్రమోషన్ సహా రుణ చెల్లింపులకు ఉపయోగించనుంది.

## హోండా థర్డ్ జనరేషన్ అమేజ్?లో అదిరిపోయే ఫీచర్స్! తెలిస్తే షాకవ్వాల్సిందే! లాంఛ్ ఎప్పుడంటే?




భారత్ మార్కెట్లోకి హోండా అమేజ్? థర్డ్ జనరేషన్! ఫీచర్స్, స్పెసిఫికేషన్స్ ఇవే! ప్రముఖ కార్ల తయారీ సంస్థ హోండా భారత్ మార్కెట్లోకి థర్డ్ జనరేషన్ అమేజ్ కారును లాంచ్? చేసేందుకు ఇప్పటికే ముహూర్తం ఖరారు చేసింది. థాయిలాండ్?లోని హోండా ఆర్ అండ్ డీ ఆసియా పసిఫిక్ సెంటర్‌లో డిజైన్ చేసిన 2024 అమేజ్ కారును డిసెంబర్ 4న మార్కెట్?లోకి విడుదల చేయనుంది. అయితే కొత్త జెనరేషన్? కారులో హోండా పలుమార్పులు చేసినట్లు, ముఖ్యంగా అధునాతన ఫీచర్స్?ను పొందుపరిచినట్లు సమాచారం. అవేంటంటే? థర్డ్ జనరేషన్ హోండా అమేజ్ మోడల్?లో ఎల్ఈడీ హెడ్ లైట్లతోపాటు రీ డిజైన్డ్ గ్రిల్?, జడ్–షేప్డ్ ఎల్ఈడీ టెయిల్ లైట్స్, న్యూ అల్లాయ్ వీల్స్, రీ డిజైన్డ్ డాష్ బోర్డ్, స్లీక్ ఎయిర్ వెంట్స్, న్యూ ఫ్రీ స్టాండింగ్ టచ్ స్క్రీన్? ఇన్ఫోటైన్?మెంట్ సిస్టమ్, ఆటోమేటిక్ క్లైమేట్ కంట్రోల్, వైర్ లెస్ ఛార్జర్, క్రూయిజ్ కంట్రోల్?తోపాటు సేఫ్టీ కోసం సిక్స్ ఎయిర్ బ్యాగ్స్ ఉంటాయని తెలుస్తోంది. హోండా అమేజ్ కారు 1.2 లీటర్ల 4 సిలిండర్ ఎస్ఓహెచ్?సీ ఐ–వీటెక్ పెట్రోల్ ఇంజిన్ (90 పీఎస్ పవర్?, 110 ఎన్ఎం టార్క్)తో అందుబాటులోకి రాబోతుందని సమాచారం. ఈ కారులో 360–డిగ్రీ సరౌండ్ వ్యూ కెమెరా? ఉంటుందని తెలుస్తోంది. కారు క్యాబిన్ నలుపు, లేత గోధుమరంగు రంగులో, సీట్స్? ఇంటీరియర్ థీమ్‌కు అనుగుణంగా ఉంటాయని సమాచారం. పాత మోడల్ హోండా అమేజ్ కారు ధర రూ.7.19 లక్షల (ఎక్స్–షోరూమ్) నుంచి రూ.9.95 లక్షల (ఎక్స్ షోరూమ్) వరకు ఉంది. న్యూ హోండా అమేజ్ ధర బహుశా రూ.7.25 లక్షల (ఎక్స్ షోరూమ్) నుంచి రూ.10.10 లక్షల (ఎక్స్ షోరూమ్) వరకు పలుకుతుందని అంచనా. హోండా తన ఫస్ట్ జనరేషన్ అమేజ్ కారును 2013లో, సెకండ్ జనరేషన్?ను 2018లో మార్కెట్లోకి తీసుకొచ్చింది. ఇప్పుడు తీసుకొస్తున్న థర్డ్ జనరేషన్? అమేజ్? మోడల్? – మారుతి సుజుకి న్యూ డిజైర్, హ్యుందాయ్ ఆరా, టాటా టిగోర్ మోడల్ కార్లతో కచ్చితంగా పోటీ పడే అవకాశం ఉంది.

## కాస్త ఊరట! ఉల్లి ధరల మంటకు కేంద్రం బ్రేకులు!



మండుతున్న ఉల్లి ధరలు – తగ్గిన టమాటా రేట్లు – స్థిరంగా బంగాళాదుంప ధరలు దేశంలో ఉల్లి ధరలు భారీగా పెరుగుతున్న నేపథ్యంలో, రేట్లను స్థిరీకరించేందుకు ప్రభుత్వం ప్రయత్నాలు మొదలుపెట్టింది. బఫర్ స్టాక్స్? నుంచి రిటైల్ మార్కెట్లోకి ఉల్లిని వీలైనంత ఎక్కువగా సరఫరా చేయాలని నిర్ణయించినట్లు మంగళవారం తెలిపింది. ప్రభుత్వ గణాంకాల ప్రకారం, దేశ రాజధాని నగరం దిల్లో ఉల్లిపాయల రిటైల్ ధర కిలో రూ.67 ఉండగా, అఖిల భారత సగటు రిటైల్ ధర కిలోకు రూ.58గా ఉంది. పండుగ సీజన్? కావడం, మండీలు మూసివేసి ఉండడం వల్ల గత 2,3 రోజులుగా మార్కెట్లోకి ఉల్లి సరఫరా బాగా తగ్గింది. దీనితో డిమాండ్ పెరిగి ఉల్లి ధరలు కూడా బాగా పెరిగాయి. అందుకే సామాన్య వినియోగదారులపై ఎలాంటి ప్రభావం పడకుండా చూసేందుకు ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది. ఈ ఉల్లి ధరలను స్థిరీకరించడానికి, బఫర్? స్టాక్స్? నుంచి రిటైల్ మార్కెట్లోకి ఉల్లి నిల్వలను భారీ మొత్తంలో సరఫరా చేయనున్నట్లు పేర్కొంది. రైలు, రోడ్డు రవాణా మార్గాల ద్వారా ఎన్?సీసీఎఫ్? ఈ ఉల్లి నిల్వలను దేశం నలుమూలలకు సరఫరా చేయనుంది. ఇక పంజాబ్?, హరిణాయా, చండీగఢ్?, హిమాచల్?, జమ్మూకశ్మీర్?, దిల్లీ మొదలైన ప్రాంతాల అవసరాలను తీర్చడానికి సోనిపట్?లోని కోల్డ్ స్టోరేజ్ నుంచి ఉల్లిపాయలను సరఫరా చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

### బఫర్ స్టాక్?

ఈ ఏడాది రబీ సీజన్?లో ప్రభుత్వం 4.7 లక్షల టన్నుల ఉల్లిపాయలను సేకరించి బఫర్ స్టాక్?గా ఉంచింది. సెప్టెంబర్? 5 నుంచి కిలో రూ.35కు చొప్పున రిటైల్ విక్రయాల కోసం పంపిణీ చేస్తోంది. ఇప్పటి వరకు బఫర్?లో ఉన్న 1.50 లక్షల టన్నుల ఉల్లిపాయనలు నాసిక్? సహా ఇతర ప్రాంతాలకు ట్రక్కుల ద్వారా పంపించారు. వ్యవసాయ శాఖ అంచనాల ప్రకారం, ఈ ఏడాది ఖరీఫ్? సీజన్.

# డొనాల్డ్ ట్రంప్ విజయం గోల్డ్ మార్కెట్ పతనం!

**గోల్డ్‌కు ట్రంప్ గుబులు**
**దేశీయ విపణిలో క్రమేణా క్షీణిస్తున్న ధరలు**
**గత 10 రోజుల్లో తులం రూ.5,350 తగ్గుదల**
**అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ గెలుపుతో మార్కెట్ రివర్స్‌గేర్**



అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ విజయం.. గోల్డ్ మార్కెట్ పతనానికి దారితీస్తున్నది. ఈ నెల 4న ట్రంప్ గెలిచినట్టు అధికారికంగా వెల్లడైన విషయం తెలిసిందే. అయితే అప్పట్నుంచి ఇప్పటిదాకా దేశీయ విపణిలో 10 గ్రాముల 24 క్యారెట్ (99.9 స్వచ్ఛత) బంగారం ధర రూ.5,350 (6.5 శాతం) పడిపోవడం గమనార్హం. డాలర్ ఇండెక్స్ (డీఎక్స్‌వై) అంతకంతకూ బలపడుతుండటం.. బులియన్ మార్కెట్‌ను బేరిష్ ట్రెండ్‌లోకి నెడుతున్నది. ప్రస్తుతం తులం రూ.77వేల దరిదాపుల్లో ఉన్నది. గత నెలాఖరున మునుపెన్నడూ లేనివిధంగా రూ.82,400 పలికిన సంగతి విదితమే. హైదరాబాద్‌లో తులం 22 క్యారెట్ రేటు రూ.70వేలకు పడిపోయింది. ఈ నేపథ్యంలో ఈ ఏడాది చివరిదాకా డౌన్‌ట్రెండ్ కొనసాగవచ్చన్న అంచనాలే వినిపిస్తున్నాయి. ఇంకా స్పష్టంగా చెప్పాలంటే అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ బాధ్యతలు చేపట్టాక, పాలసీ నిర్ణయాలు వచ్చేదాకా గోల్డ్ రేట్ కరెక్షన్ ఉంటుందంటున్నారు.

### ఎందుకింత ఒత్తిడి?

గత 10 రోజులుగా బంగారం ధరలు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నాయి. బహిరంగ మార్కెట్‌తోపాటు కమోడిటీ ఫ్యూచర్స్ ట్రేడింగ్‌లోనూ ఈ ప్రభావం స్పష్టంగా కనిపిస్తున్నది. గతంలో అమెరికా అధ్యక్షుడిగా ఉన్నప్పుడు ట్రంప్ విధానాలను గమనిస్తే.. ఆ దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేందుకు అనేక చర్యలు చేపట్టారు. అమెరికాకు చైనా నుంచి వచ్చే వస్తూత్పత్తులపై అధిక సుంకాలు విధించడం, వీసా విధానాన్ని కఠినతరం చేయడం వంటివి వీటిలో ఉన్నాయి. మళ్లీ జనవరి నుంచి ఆయనే అధ్యక్షుడిగా రానుండటంతో అమెరికా ఎకానమీపై ముఖ్యంగా ఆ దేశ కరెన్సీ డాలర్‌కు ఎక్కడలేని డిమాండ్‌ను తెచ్చిపెడుతున్నది. దీంతో పెట్టుబడులన్నీ స్టాక్స్, బాండ్ల మార్కెట్ వైపు వెళ్లిపోతున్నాయి. ఫలితంగా పసిడికి ఆదరణ తగ్గి ధరల క్షీణత చోటుచేసుకుంటున్నది.

### ప్రభావితాంశాలివే..బిట్‌కాయిన్

బిట్‌కాయిన్‌పట్ల మదుపరులు చూపిస్తున్న అమితాసక్తి కూడా గోల్డ్ మార్కెట్ క్రాష్‌కు దారితీస్తున్నది. ఈ వర్చువల్ కరెన్సీకి అమెరికా మద్దతు ఉండబోతుందన్న అంచనాలే ఇందుకు కారణం. ఈ క్రమంలోనే తరలివస్తున్న పెట్టుబడులతో మళ్లీ ఆల్‌టైమ్ హైల్లో కి బిట్‌కాయిన్ విలువ వెళ్లింది. ప్రస్తుతం విలువ 89వేల డాలర్లపైనే పలుకుతున్నది.

### ఈక్విటీ మార్కెట్లు

స్టాక్ మార్కెట్లలో నష్టాలను, ఒడిదొడుకులను తట్టుకొనేందుకు ఇన్వెస్టర్లు ఎంచుకొనే సురక్షిత పెట్టుబడి మార్గమే బంగారం. అయితే ప్రస్తుతం మారిన ట్రెండ్‌తో ఇన్నాళ్లూ పెట్టిన పెట్టుబడులను గోల్డ్ మార్కెట్ నుంచి మదుపరులు వెనక్కి తీసుకుంటున్నారు. రిస్క్ ఎక్కువగా ఉన్నా ఈక్విటీల్లోనే ఇన్వెస్ట్ చేసేందుకు సిద్ధమైపోతున్నారు. ఈటీఎఫ్‌ల నుంచి తరలిపోతున్న నిధులే ఇందుకు నిదర్శనం.

### ఉద్రిక్తతలు తగ్గుతాయని..

యూరప్‌తోపాటు పశ్చిమాసియా దేశాల్లో ఉద్రిక్తతలు తగ్గుముఖం పడుతాయన్న అంచనాలు కూడా పసిడి ధరల్ని కిందకు లాగుతున్నాయి. అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ ఎన్నికైతే రాజకీయ, భౌగోళిక పరిస్థితుల్లో మార్పు ఉంటుందన్న విశ్వాసం మెజారిటీ మదుపరుల్లో కనిపిస్తున్నది.

### డాలర్ ఇండెక్స్...

ట్రంప్ గెలుపుతో ప్రపంచ కరెన్సీగా పేరున్న అమెరికా డాలర్లకు భారీగా డిమాండ్ వచ్చిపడింది. ఈ క్రమంలోనే డాలర్ ఇండెక్స్ పరుగులు పెడుతున్నది. దేశీయ మార్కెట్ నుంచి గతకొద్ది రోజులుగా తరలిపోతున్న విదేశీ పెట్టుబడులు సైతం అమెరికన్ మార్కెట్లలోకే చేరుతున్నాయి.

### గ్లోబల్ మార్కెట్‌లో..

అంతర్జాతీయ మార్కెట్‌లోనూ పసిడి ధరలు నేలచూపుల్నే చూస్తున్నాయి. ఔన్సు గోల్డ్ విలువ రికార్డు స్థాయిల నుంచి దిగజారింది. కొమెక్స్ గోల్డ్ ఫ్యూచర్స్‌లో 2,557.40 డాలర్లు పలికింది. అమెరికా ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ వడ్డీరేట్లను తగ్గిస్తుండటం కూడా పుత్తడి మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీస్తున్నది.

# మీ హోమ్ రెనోవేషన్? కోసం లోన్? కావాలా? ఇలా చేస్తే చాలు - తక్కువ వడ్డీతో రుణం గ్యారెంటీ



మీ పాత ఇంటిని రినోవేషన్ చేయించాలా? ఇందుకోసం బ్యాంక్? లోన్ కావాలా? ఈ సింపుల్ టిప్స్ మీ కోసమే! చాలా మంది తమ పాత ఇంటిని సరికొత్తగా తీర్చిదిద్దుకోవాలని అనుకుంటారు. అయితే ఇప్పుడున్న పరిస్థితుల్లో అది అంత ఈజీ వ్యవహారం కాదు. హోమ్ రెనోవేషన్?కు చాలా పెద్దమొత్తంలో డబ్బులు ఖర్చు చేయాల్సి ఉంటుంది. ఇందుకోసం హోం రినోవేషన్ లోన్‌ను తీసుకుంటే బెటర్. ఈ లోన్‌ను తీసుకునేటప్పుడు పరిగణనలోకి తీసుకోవాల్సిన అంశాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

### ఇంటి విలువకు రెక్కలు

కొత్త ఇంటిని నిర్మించడానికి, పాత ఇంటికి రినోవేషన్ చేయించడానికి మధ్య చాలా తేడా ఉంది. కొత్త ఇల్లు కట్టడానికి ఎంత ఖర్చవుతుందో మనం ముందే అంచనా వేయొచ్చు. కానీ పాత ఇంటి పునరుద్ధరణ ఖర్చును ముందే అంచనా వేయలేం. పాత ఇంటి అసలు నిర్మాణం దెబ్బతినకుండా దాన్ని జాగ్రత్తగా పునరుద్ధరించాల్సి ఉంటుంది. రిస్క్ తీసుకొని మనం పాత ఇంటిని పునరుద్ధరిస్తే, కచ్చితంగా దాని మార్కెట్ విలువ పెరుగుతుంది. అందుకే హోం రినోవేషన్ వల్ల ఆ ఇంటి యజమానులకు లాభమే తప్ప నష్టం కలగదు.

### మరమ్మతు ఖర్చులకు చెల్లు

ఇంటిని రినోవేషన్ చేయిస్తే యజమానికి ప్రతి సంవత్సరం చాలా మరమ్మతు ఖర్చులు మిగిలిపోతాయి. పాత ఇంటికి పదేపదే మరమ్మతులు చేయించాల్సి వస్తుంటే, తప్పకుండా హోం రినోవేషన్‌కు మొగ్గుచూపడం బెటర్. రినోవేషన్ చేయించే క్రమంలో ఇంటిలో వాస్తుపరమైన మార్పులు చేసుకోవచ్చు. అదనంగా గదులు నిర్మించుకోవచ్చు. కొత్త అవసరాలకు అనుగుణంగా ఇంట్లో మార్పులు చేయొచ్చు. ఇవన్నీ కలిసి రినోవేషన్ తర్వాత ఇంటి విలువను పెంచుతాయి.

### వడ్డీరేటు, రీపేమెంట్

ఇంటి రినోవేషన్ లోన్‌ను బ్యాంకులు, ఆర్థిక సంస్థల నుంచి రుణం తీసుకోవచ్చు. సాధారణ హోం లోన్ వడ్డీ రేట్లే ఈ లోన్‌కు కూడా వర్తిస్తాయి. ఫ్లోటింగ్ వడ్డీరేటు లేదా నిర్దిష్ట కాల స్థిర వడ్డీరేటుల్లో ఏదైనా ఒకదాన్ని మనం ఎంపిక చేసుకోవాలి. ఇంటి ప్రస్తుత మార్కెట్ ధరపై ప్రతిపాదిత సీలింగ్‌కు లోబడి రినోవేషన్ వ్యయ అంచనాలో 100 శాతం దాకా లోన్ చేస్తారు. క్రెడిట్ స్కోరు బాగా ఉన్నవారికి వడ్డీరేటు తక్కువగా ఉంటుంది. మెటీరియల్స్, లేబర్ ఖర్చులు, కాంట్రాక్టర్ ఫీజుల వంటి రినోవేషన్ ఖర్చుల కోసం ఈ ఫండ్స్‌ను వాడాలి. ఈ లోన్ రీపేమెంట్ రూల్స్ సరళతరంగానే ఉంటాయి. హోం రినోవేషన్ లోన్‌కు వ్యక్తిగతంగా లేదా ఉమ్మడిగా కూడా దరఖాస్తు చేయొచ్చు. లోన్ కాలవ్యవధి 15 సంవత్సరాల వరకు ఉంటుంది. రుణం తీసుకునే సమయంలో మీ వయసు, ఇంటి వయసు, మీ ఆదాయం మొదలైన వాటి ఆధారంగా రుణ కాలవ్యవధిని నిర్ణయిస్తారు.

### ఆర్థిక పరిస్థితిపై అంచనాకు వచ్చాకే

మీ ఆర్థిక పరిస్థితి, అవసరాలకు సరిపోయేలా ఉండే హోం రినోవేషన్ లోన్‌ను ఎంచుకోవాలి. ప్రతినెలా ఎంతమేర ఈఎంఐ చెల్లించగలరు? అనే దానిపై మీకు స్పష్టమైన అంచనా ఉండాలి. హోం రినోవేషన్ కోసం వాడే మెటీరియల్స్, పనివాళ్ల ఖర్చులకు ఎంత డబ్బులు అవసరం అవుతాయనే దానిపైనా ముందస్తు ఎస్టిమేషన్‌ను రూపొందించుకోవాలి. స్థానిక సంస్థల అనుమతులు, అత్యవసర ఖర్చులు వంటి అన్ని ఖర్చులను కలుపుకొని లెక్కలు వేసుకోవాలి. ఇవన్నీ చూసుకున్న తర్వాతే హోం రినోవేషన్ లోన్ కోసం బ్యాంకుకు వెళితే బెటర్. తొందరపాటులో లోన్ తీసుకొని తర్వాత కట్టలేకపోతే ఇబ్బందుల్లో పడతారు. ఈ లోన్‌కు సంబంధించిన వడ్డీ కాంపోనెంట్‌పై సెక్షన్ 24 కింద సంవత్సరానికి రూ.30 వేల వరకు పన్ను ప్రయోజనం లభిస్తుంది.

### పర్సనల్ లోన్

ఇంటి రినోవేషన్ కోసం మనం బ్యాంకు నుంచి పర్సనల్ లోన్ తీసుకోవచ్చు. మంచి క్రెడిట్ స్కోరు ఉన్నవారికి ఈ లోన్‌ను పూచీకత్తు లేకుండానే ఇస్తారు. కొన్ని బ్యాంకులు రూ.25 లక్షల దాకా పర్సనల్ లోన్ ఇస్తాయి. హోం రినోవేషన్ లోన్‌తో పోలిస్తే పర్సనల్ లోన్‌లో వడ్డీ రేటు ఎక్కువ. లోన్ రీపేమెంట్ కాల వ్యవధి ఐదేళ్లలోపు ఉంటుంది. ఎక్కువ విలువగల షేర్లు/మ్యూచువల్ ఫండ్లు కలిగి ఉన్నవారు వాటిపైనా లోన్ తీసుకోవచ్చు.

### టాప్–అప్ లోన్

ఇప్పటికే హోం లోన్ ఉన్నవారు ఇంటి రినోవేషన్‌ను చేయదలిస్తే టాప్–అప్ లోన్ కోసం అప్లై చేయొచ్చు. టాప్–అప్ లోన్‌లో భాగంగా మీ ప్రస్తుత హోం లోన్ అమౌంటుకు మించి అదనపు నిధులను తీసుకోవచ్చు.ఈ ఫండ్స్‌ను హోం రినోవేషన్ సహా వివిధ పనుల కోసం వాడుకోవచ్చు. లోన్ అగ్రిమెంటుపై సంతకం చేసే ముందు నిబంధనలను పూర్తిగా చదువుకోవాలి. వడ్డీ రేట్లు, రీపేమెంట్ షెడ్యూల్, ముందస్తు చెల్లింపు జరిమానాలు, ఏవైనా అదనపు ఛార్జీల సమాచారాన్ని తెలుసుకోవాలి.

### ఈ డాక్యుమెంట్స్ తప్పనిసరి

హోం రినోవేషన్ లోన్‌కు అప్లై చేయాలంటే కొన్ని డాక్యుమెంట్స్ తప్పనిసరి. ఏదైనా ప్రభుత్వ గుర్తింపు పత్రం, ఆదాయ రుజువు, ఆస్తి టైటిల్ డీడ్, గత ఆరు నెలల బ్యాంకు స్టేట్‌మెంట్, పునరుద్ధరణ పనికి సంబంధించిన ఇంజనీర్? అంచనాకు సంబంధించిన ప్రాథమిక డాక్యుమెంట్స్ సిద్ధం చేసుకోవాలి. ఇప్పటికే హోం లోన్ తీసుకున్న వాళ్లకు ఈ డాక్యుమెంటేషన్ ప్రక్రియ చాలా ఈజీగా అయిపోతుంది. కొన్ని బ్యాంకులు పే స్లిప్ కూడా అడగవు. ఇంటి యజమాని ఇచ్చిన అంగీకార లేఖ సరిపోతుంది. స్వయం ఉపాధి పొందేవారు రుణాన్ని తిరిగి చెల్లించగలరని నిరూపించడానికి ఆదాయ రుజువులను చూపించాలి.

# వరుసగా ఐదో రోజు భారీ నష్టాలు సెన్సెక్స్? 984 పాయింట్స్ డౌన్?

23,600కు పడిపోయిన నిఫ్టీ భారీగా నష్టపోయిన ఆటో, బ్యాంకింగ్?, ఫైనాన్సింగ్ స్టాక్స్? దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా ఐదో రోజు భారీ నష్టాలతో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలు రావడం, విదేశీ సంస్థాగత పెట్టుబడులు భారీగా తరలివెళ్తుండడమే ఇందుకు కారణం. వీటికి తోడు అక్టోబర్?లో వినియోగ ధరల సూచీ (సీపీఐ) ఆధారిత ద్రవ్యోల్బణం 6.21 శాతానికి పెరగడం కూడా మదుపరుల సెంటిమెంట్?ను దెబ్బతీసింది. బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజీ సూచీ సెన్సెక్స్? 984 పాయింట్లు నష్టపోయి 77,690 వద్ద స్థిరపడింది. జాతీయ స్టాక్ ఎక్స్ఛేంజీ సూచీ నిఫ్టీ 324 పాయింట్లు కోల్పోయి 23,559 వద్ద ముగిసింది. లాభపడిన షేర్లు : టాటా మోటార్స్?, ఎన్?టీపీసీ, ఏసియన్ పెయింట్స్?, ఇన్ఫోసిస్? నష్టపోయిన షేర్లు : టాటా స్టీల్?, ఎం అండ్ ఎం, అదానీ పోర్ట్స్?, హెచ్?డీఎఫ్?సీ బ్యాంక్?, ఎస్?బీఐ, ఇండస్?ఇండ్? బ్యాంక్, కోటక్ బ్యాంక్?, యాక్సిస్ బ్యాంక్?, రిలయన్స్?, పవర్?గ్రిడ్?, టీసీఎస్

### విదేశీ పెట్టుబడులు

స్టాక్ ఎక్స్ఛేంజ్ డేటా ప్రకారం, మంగళవారం విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు ఏకంగా రూ.3,024.31 కోట్ల విలువైన ఈక్విటీ షేర్లను అమ్మేశారు.

### గ్లోబల్ మార్కెట్స్?

బుధవారం ఏసియన్ మార్కెట్లలో సియోల్?, టోక్యో, హాంకాంగ్ నష్టాలతో ముగియగా, షాంఘై లాభాలతో స్థిరపడింది. ప్రస్తుతం యూరోపియన్ మార్కెట్లు లాభాల్లో కొనసాగుతున్నాయి. మంగళవారం యూఎస్ మార్కెట్లు నష్టాలతో ముగిసిన విషయం తెలిసిందే.

### రూపాయి విలువ

అంతర్జాతీయ మార్కెట్లో రూపాయి విలువ ఒక్క పైసా పెరిగింది. ప్రస్తుతం డాలర్?తో పోల్చితే రూపాయి మారకం విలువ రూ.84.38గా ఉంది.

### ముడిచమురు ధరలు

అంతర్జాతీయ మార్కెట్లో ముడిచమురు ధరలు 0.93 శాతం మేర పెరిగాయి. ప్రస్తుతం బ్యారెల్ క్రూడ్ ఆయిల్ ధర 72.56 డాలర్లుగా ఉంది.



### పెట్రోల్, డీజిల్?? ధరలు

తెలుగు రాష్ట్రాలైన ఏపీ, తెలంగాణలో పెట్రోల్?, డీజిల్? ధరలు స్థిరంగా ఉన్నాయి. హైదరాబాద్?లో లీటర్ పెట్రోల్? ధర రూ.107.39గా ఉంది. డీజిల్? ధర రూ.95.63గా ఉంది. విశాఖపట్నం?లో లీటర్ పెట్రోల్? ధర రూ.108.27గా ఉంది. డీజిల్? ధర రూ.96.16గా ఉంది. దిల్లీలో లీటర్? పెట్రోల్? ధర రూ.94.76గా ఉంటే, డీజిల్? ధర రూ.87.66గా ఉంది.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY తెలుగు దినపత్రిక
మంగళవారం 12 - 08 - 2025

# అత్తతో అక్రమ సంబంధం.. మేనమామను చంపిన అల్లుడు



యువకుడు తన మేనమామ భార్యపై కన్నేశాడు. ఆమెనువిజయనగరం : ఓ యువకుడు తన మేనమామ భార్యపై కన్నేశాడు. ఆమెను లొంగదీసుకుని, అక్రమ సంబంధం పెట్టుకున్నాడు. ఆ తర్వాత తనకు అడ్డు వస్తున్న మేనమామను అంతమొందించాడు. ఈ దారుణ ఘటన విజయనగరం జిల్లాలోని కెరటం గ్రామంలో వెలుగు చూసింది.వివరాల్లోకి వెళ్తే.. కెరటం గ్రామానికి చెందిన కృష్ణ తన భార్యతో కలిసి నివాసం ఉంటున్నాడు. ఇక కృష్ణ మేనల్లుడు సాయి వీరి ఇంటికి తరుచుగా వచ్చి వెళ్లేవాడు.ఈ క్రమంలో మేనమామ భార్యతోాయికి చనువు పెరిగింది. ఈ చనువు అక్రమ సంబంధానికి దారి తీసింది. విషయం తెలుసుకున్న మేనమామ కృష్ణ.. మేనల్లుడు సాయిని పలుమార్లు హెచ్చరించాడు. అయినా కూడా అతను వినిపించుకోలేదు.ఇక తన అక్రమ సంబంధానికి అడ్డొస్తున్నాడని, మేనమామను అంతమొందిస్తే తనకు ఎలాంటి ఇబ్బంది ఉండదని సాయి భావించాడు. ఇంకేముంది ఇటీవలే ఎవరికీ తెలియకుండా కృష్ణను హత్య చేసి.. కెరటం గ్రామానికి సమీపంలో ఉన్న చెరువు వద్ద పూడ్చిపెట్టాడు. అనంతరం తనకేమీ తెలియనట్లు ఆ ఇంటికి వచ్చి వెళ్తున్నాడు.గ్రామస్తుల ఫిర్యాదుతో వెలుగులోకి..అయితే కృష్ణ గత కొన్ని రోజుల నుంచి కనిపించడం లేదని బంధువులు, గ్రామస్తులు కలిసి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. కృష్ణ చివరిసారిగా సాయితో కలిసి కనిపించినట్లు పోలీసులు ఆధారాలు సేకరించారు. ఆ తర్వాత సాయి ఆకస్మాత్తుగా కనిపించడంతో పోలీసుల అనుమానానికి బలం చేకూరింది. దీంతో సాయి ఆచూకీ కోసం పోలీసులు గాలిస్తున్నారు. గ్రామ పరిసరాలు, సమీప పట్టణాలు, బంధువుల ఇళ్లు అన్నీ వెదికినా, అతడి జాడ ఇంకా దొరకలేదు. నిందితుడు పరారీలో ఉన్నాడని, త్వరలో పట్టుకుని న్యాయం చేస్తామని పోలీసులు తెలిపారు

# అసమర్థ కాంగ్రెస్ పాలనతో తెలంగాణలో తీవ్ర ఆర్థిక సంక్షోభం : కేటీఆర్

అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కాగ్ క్వార్టర్లీ రిపోర్టుపై కేటీఆర్ తీవ్రంగా స్పందించారురాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కాగ్ క్వార్టర్లీ రిపోర్టుపై కేటీఆర్ తీవ్రంగా స్పందించారు.కాగ్ త్రైమాసిక నివేదిక ప్రకారం రాష్ట్ర ఆదాయం బాగా తగ్గింది అని కేటీఆర్ పేర్కొన్నారు. రాష్ట్ర ఆదాయం తగ్గడం ప్రమాద ఘంటికలను మోగిస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యంతో ఆర్థిక రంగం దెబ్బతింటోంది. ఒక్క సంక్షేమ పథకాన్ని అమలు చేయకుండా, ఒక్క ప్రాజెక్టు కట్టకుండా, విద్యార్థులకు మంచి భోజనం పెట్టకుండా, అప్పులతో ఏం చేస్తున్నారో ప్రభుత్వం బయటపెట్టాలి. ఆరు గ్యారంటీల అమలు సంగతేమో కానీ.. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను మాత్రం కాంగ్రెస్ ప్రభుత్వం గ్యారెంటీగా ఖతం పట్టించింది అని కేటీఆర్ మండి పడ్డారుకాగ్ ఇచ్చిన తాజా నివేదికలోని అంశాలను ప్రస్తావన, రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక తెలంగాణ ఆర్థిక పరిస్థితి పూర్తిగా దిగజారింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన మూడు నెలల్లోనే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తలకిందులైంది. రాష్ట్ర ఆదాయం తగ్గుతుంటే.. అప్పులు మాత్రం పెరుగుతున్నాయి. రూ. 2,738 కోట్ల మిగులు ఉంటుందని బడ్జెట్‌లో చూపారు. మొదటి త్రైమాసికానికే రూ. 10,583 కోట్ల రెవెన్యూ లోటు ఉంది. మూడు నెలల్లోనే రూ. 20,266 కోట్లు అప్పుగా తీసుకున్నారు. పన్నేతర ఆదాయం కూడా దారుణంగా పడిపోయిందని, బడ్జెట్‌లో అంచనా వేసిన దానిలో కేవలం 3.37 శాతం మాత్రమే వసూలు అయ్యింది. ఒక్క రోడ్డు వేయలేదు.. ఒక్క కొత్త ప్రాజెక్టు కూడా కట్టలేదు. తెలంగాణ ఆర్థిక వ్యవస్థ ఆటో పైలట్‌లో ఉందని గొప్పలు చెప్పుకున్న కాంగ్రెస్ ఆర్థిక



నిపుణులు ఈ పరిస్థితిపై ఏం సమాధానం చెబుతారు? ? అని కేటీఆర్ని లదీశారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను తిరిగి గాడిలో పెట్టడానికి ప్రభుత్వం దగ్గర ఎలాంటి ప్రణాళిక ఉందో ప్రజలకు స్పష్టంగా చెప్పాలని డిమాండ్ చేశారు

# కేఆర్ఎంబీలో ఏపీ పెత్తనం.. బోర్డులో తెలంగాణ అధికారులేరి?

**1 ఈఈ, 4 ఏఈఈ పోస్టులు ఖాళీ**

**భర్తీపై దృష్టి సారించని తెలంగాణ**

**బోర్డు ఏపీకి వెళ్తుందని ప్రచారం**

**రాష్ట్ర అధికారుల విముఖత**

**ఆంధ్రోళ్లతో నింపేలా పావులు**

**రాష్ట్రానికి నష్టమంటున్న ఇంజినీర్లు**




కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు (కేఆర్ఎంబీ)లో ఏపీ పెత్తనమే కొనసాగుతున్నది. బోర్డులో తెలంగాణకు సంబంధించిన పోస్టులన్నీ సుదీర్ఘకాలం నుంచి ఖాళీగా ఉన్నా, వాటి భర్తీకి ప్రభుత్వం చొరవ చూపడం లేదు. బోర్డు విశాఖకు తరలుతుందన్న ఉద్దేశంతో రాష్ట్ర అధికారులు బోర్డులోకి వెళ్లేందుకు ఆసక్తి చూపడం లేదు. ఇదే అదునుగా ఏపీకి అనుకూలంగా బోర్డు పావులు కదుపుతున్నట్టు తెలుస్తున్నది. కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు (కేఆర్ఎంబీ)లో ఏపీ పెత్తనమే కొనసాగుతున్నది. బోర్డులో తెలంగాణకు సంబంధించిన పోస్టులన్నీ సుదీర్ఘకాలం నుంచి ఖాళీగా ఉన్నా, వాటి భర్తీకి ప్రభుత్వం చొరవ చూపడం లేదు. బోర్డు విశాఖకు తరలుతుందన్న ఉద్దేశంతో రాష్ట్ర అధికారులు బోర్డులోకి వెళ్లేందుకు ఆసక్తి చూపడం లేదు. ఇదే అదునుగా ఏపీకి అనుకూలంగా బోర్డు పావులు కదుపుతున్నట్టు తెలుస్తున్నది. బోర్డులో ఖాళీ పోస్టులన్నింటినీ ఏపీ అధికారులతో నింపేందుకు సన్నద్ధమవుతున్నదని విశ్వసనీయ సమాచారం. విభజన చట్టం ప్రకారం తెలంగాణ, ఏపీ మధ్య కృష్ణా, గోదావరి నదీ జలాల పంపిణీ, వివాదాల పరిష్కారానికి రివర్ బోర్డులు ఏర్పాటయ్యాయి. ఈ బోర్డుల్లో చైర్మన్, మెంబర్ సెక్రటరీ, ఇద్దరు మెంబర్లను కేంద్రం నియమిస్తుంది. మిగతా బోర్డు సెక్రటేరియట్‌లో ఇరు రాష్ట్రాల నుంచి ఎస్ఈలు, ఈఈలు, డీఈఈ, ఏఈఈలు సమాన నిష్పత్తిలో నియమించుకుంటారు.కేఆర్ఎంబీలో 2 ఎస్ఈ (సూపరింటెండెంట్ ఇంజినీర్), 4 ఈఈ (ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్), 6 డీఈఈ (డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్), 10 ఏఈఈ (అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్) పోస్టులు మొత్తం 22 ఉన్నాయి. ఆ పోస్టులను ఇరు రాష్ట్రాలకు సంబంధించిన అధికారులతో సమాన నిష్పత్తిలో భర్తీ చేయాలి. ఇవి గాకుండా ఎలక్ట్రికల్ ఇంజినీర్, అకౌంట్స్ ఆఫీసర్, సూపరింటెండెంట్, సీనియర్, జూనియర్ అసిస్టెంట్ పోస్టులున్నాయి. అయితే ఏపీకి సంబంధించిన 50% పోస్టులన్నీ ఆ రాష్ట్ర అధికారులతో భర్తీ చేశారు. ప్రస్తుతం తెలంగాణకు సంబంధించి 50% కోటాలో చాలా పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఒక ఈఈ పోస్టు ఇప్పటికీ ఖాళీ ఉన్నది. వచ్చేనెలలో మరో ఈఈ పోస్టు ఖాళీ కానున్నది. 5 ఏఈఈ పోస్టుల్లో ఒక్క ఏఈఈ మాత్రమే ఉండగా, నాలుగు పోస్టులు ఖాళీ ఉన్నాయి. ఉన్న ఆ ఒక్క ఏఈఈ పదవీకాలం వచ్చే నెలతో ముగియనున్నది. దీంతో ప్రస్తుతం బోర్డులో కీలక వ్యవహారాలన్నీ ఏపీ అధికారులే చక్కబెడుతున్నారు. బోర్డులో తెలంగాణ గొంతుకను, అభిప్రాయాలను బలంగా వినిపించే అనుభవజ్ఞులు లేకుండాపోయారు.

**ఏపీ అధికారులతో భర్తీకి కుయుక్తులు**

తెలంగాణ కోటాకు సంబంధించిన పోస్టుల భర్తీకి ఆసక్తి ఉన్న ఉద్యోగుల నుంచి తెలంగాణ రాష్ట్ర సాగునీటి పారుదల శాఖ ఇప్పటికే గత మార్చి నుంచి దాదాపు 4 దఫాలుగా దరఖాస్తులను కోరింది. అయితే, కేఆర్ఎంబీలోకి డిప్యుటేషన్‌పై వెళ్లేందుకు రాష్ట్ర ఇరిగేషన్ ఉద్యోగులెవరూ ఆసక్తి చూపడం లేదు. కేఆర్ఎంబీని త్వరలోనే ఏపీకి తరలిస్తారనే ప్రచా రం కొనసాగుతున్నది. ఒకవేళ అదే జరిగితే ఏపీకి వెళ్లి విధులు నిర్వర్తించాల్సి వస్తుందనే కారణంతో ఎవరూ ముందుకు రావడంలేదని తెలుస్తున్నది. బోర్డులో పనిచేసే అధికారులకు గతంలో బేసిక్ వేతనంపై 25శాతం ఇన్సెంటివ్ చెల్లించేవారు. ఇటీవల దాన్ని కూడా రద్దు చేశారు. దీంతో బోర్డులోకి వెళ్లేందుకు రాష్ట్ర అధికారులు ఆసక్తి చూపడం లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా బోర్డులో ఉద్యోగుల భర్తీకి ఎలాంటి చొరవ చూపడం లేదు. సుదీర్ఘకాలంగా తెలంగాణ కోటా పోస్టులను భర్తీ చేయకపోవడంతో ఇప్పుడు పోస్టులను ఏపీ అధికారులతో భర్తీ చేయాలని బోర్డు సన్నాహాలు చేస్తున్నట్టు సమాచారం. అదే జరిగితే ఏఈఈ పోస్టులన్నింట్లో ఏపీ అధికారులే తిష్ట వేయనున్నారు. అది బోర్డులో తెలంగాణకు చాలా ఇబ్బందికరమని రాష్ట్ర ఇంజినీర్లు చెప్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టికి ఈ విషయాన్ని ఎన్నిసార్లు తీసుకెళ్లినా స్పందించడం లేదని వివరిస్తున్నారు. ఇకనైనా ప్రభుత్వం తక్షణం స్పందిం చి, దీనిపై దృష్టి సారించాలని కోరుతున్నారు

# తనకు ఎదురుపడ్డ సింహాన్నే భయపెట్టిన వ్యక్తి.. షాకింగ్ వీడియో



సింహం అడవికే రారాజు. అలాంటి సింహం మనకు ఎదురుపడితే..? ఇంకేమైనా ఉందా.. గుండె ఆగిపోదూ. అలాంటిది ఓ వ్యక్తి ఆ అడవి మృగాన్నే భయపెట్టాడు. సింహం. అడవికే రారాజు. అలాంటి సింహం మనకు ఎదురుపడితే..? ఇంకేమైనా ఉందా.. గుండె ఆగిపోదూ. అలాంటిది ఓ వ్యక్తి ఆ అడవి మృగాన్నే భయపెట్టాడు. ఇందుకు సంబంధించిన షాకింగ్ వీడియో ఒకటి ప్రస్తుతం నెట్టింట తెగ వైరల్ అవుతోంది%గుజరాత్‌లోని జునాగఢ్ జిల్లా దుంగార్‌పూర్‌లోని పాతాపూర్ గ్రామంలో గల ఆధార్ సిమెంట్ ఫ్యాక్టరీ వద్ద ఓ సింహం, మనిషి ఒక్కసారిగా ఎదురుపడ్డారు. సింహాన్ని చూసిన ఆ వ్యక్తి ఒక్కసారిగా వెనక్కి పరుగులు తీశాడు. సింహం కూడా వచ్చిన దారినే వెనక్కి పరుగు తీసింది. ఇందుకు సంబంధించిన షాకింగ్ దృశ్యాలు అక్కడే ఉన్న సీసీటీవీ ఫుటేజ్‌లో రికార్డయ్యాయి. ఆ వీడియో ప్రకారం.. రాత్రి 10 గంటల సమయంలో ఫ్యాక్టరీ బయటకు వచ్చిన వ్యక్తి గేటు వైపు నడుస్తూ కనిపించాడు. సింహం గేటుకు సమీపంలోకి వచ్చింది. మనిషి, సింహం హఠాత్తుగా ఎదురుపడ్డారు. అనంతరం ఒక్కసారిగా ఎవరిదారిన వాళ్లు వెనక్కి పరులు తీశారు. ఇందుకు సంబంధించిన వీడియో వైరల్ అవుతోంది.ఈ ఘటనపై ఫ్యాక్టరీ యజమాని సాగర్ కోటేచా స్పందించారు. చాలా రోజులుగా ఈ ప్రాంతంలో సింహాలు కనిపిస్తున్నట్లు చెప్పారు. ‘ఇది అటవీ ప్రాంతం కాబట్టి అడవి మృగాలు తిరుగుతుంటాయి. రాత్రి పూట, తెల్లవారుజామున సింహాలు కనిపించడం సర్వసాధారణం. సింహం ఎదురుపడగానే ఆ వ్యక్తి భయంతో వెనక్కి పరిగెత్తుకుంటూ వచ్చాడు. సింహం కూడా వెనుదిరిగింది’ అని తెలిపారు. మరోవైపు వైరల్ అవుతున్న వీడియో చూసిన నెటిజన్లు రకరకాలుగా కామెంట్స్ చేస్తున్నారు. ఆ వ్యక్తి సింహాన్నే భయపెట్టాడు అంటూ కామెంట్స్ చేస్తున్నారు

# తెరుచుకోని ఎయిరిండియా ఫ్లైట్ డోర్లు.. గంటపాట

విమానంలో చిక్కుకున్న ప్రయాణికుల ఎయిరిండియా విమానంలో ప్రయాణికులకు చేదు అనుభవం ఎదురైంది. ఢిల్లీ నుంచి రాయ్‌పూర్ చేరుకున్న విమానం ల్యాండ్ అయిన తర్వాత డోర్ తెరుచుకోలేదు. దాంతో ఆ విమానంలో ప్రయాణిస్తున్న ఓ ఎమ్మెల్యే సహా 160 మంది ప్ర%ూఅతీ ×అఒఖు ఎయిరిండియా విమానంలో ప్రయాణికులకు చేదు అనుభవం ఎదురైంది. ఢిల్లీ నుంచి రాయ్‌పూర్ చేరుకున్న విమానం ల్యాండ్ అయిన తర్వాత డోర్ తెరుచుకోలేదు. దాంతో ఆ విమానంలో ప్రయాణిస్తున్న ఓ ఎమ్మెల్యే సహా 160 మంది ప్రయాణికులు గంటకుపైగా లోపలే చిక్కుకుపోయారు. ఆదివారం రాత్రి రాయ్‌పూర్‌లోని స్వామి వివేకానందవిమానాశ్రయంలోఈఘటన చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళ్తే.. ఎయిరిండియాకు చెందిన2797 విమానం ఆదివారం రాత్రి 8.15 గంటలకు ఢిల్లీలో బయలుదేరి రాత్రి 10.05 గంటలకు రాయ్‌పూర్‌కు చేరుకుంది. రాయ్‌పూర్ ఎయిర్‌పోర్టులో సురక్షితంగా ల్యాండ్ అయింది. ల్యాండింగ్ అనంతరం విమానం డోర్ తెరుచుకోకపోవడంతో ప్రయాణికులు బయటకు రాలేకపోయారు. ఆ విమానంలో బిలాస్‌పూర్ జిల్లా కోట నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ ఎమ్మెల్యే అటల్ శ్రీవాస్తవ కూడా ఉన్నారు.దాదాపు గంటపాటు విమానం డోర్లు తెరుచుకోకపోవడం, సిబ్బంది సరైన సమాచారం ఇవ్వకపోవడంతో ప్రయాణికుల్లో ఆందోళన మొదలైంది. అదే సమయంలో విమానంలో విద్యుత్ సరఫరా కూడా నిలిచిపోవడంతో వారి ఇబ్బందులు రెట్టింపయ్యాయి. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో చివరికి ఎయిర్‌లైన్స్ సిబ్బంది స్పందించారు. కేవలం సాంకేతిక లోపం కారణంగా డోర్ తెరుచుకోలేదని చెప్పారు. ఎట్టకేలకు రాత్రి 11.00 గంటల తర్వాత సాంకేతిక సమస్యను సరిచేసి ప్రయాణికులందరినీ సురక్షితంగా కిందకు దించారు.కాగా ఈ ఘటనపై డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ సోమవారం మధ్యాహ్నం వరకు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. అయితే



ఎయిరిండియా విమానాల్లో తరచూ సాంకేతిక సమస్యలు తలెత్తుతుండటం, ప్రయాణికులకు సరైన సమాచారం ఇవ్వడంలో సిబ్బంది విఫలమవడం లాంటి ఘటనల నేపథ్యంలో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి

## ఢిల్లీకి వెంకయ్యనాయుడు.. ఆసక్తికర పరిణామాలు..!



మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు ఢిల్లీ పర్యటనలో ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకున్నాయి. ఆయన ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించి కీలక నేతలతో భేటీ అయ్యారు. అలాగే, ప్రధాని నరేంద్ర మోదీతో సమావేశం, ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యదర్శి అరుణ్ కుమార్‌ను కలిశారు. %ఎవఅఝఖుఖుష్ట ఛీఖుఅఒబఎ మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు ఢిల్లీ పర్యటనలో ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకున్నాయి. ఆయన ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించి కీలక నేతలతో భేటీ అయ్యారు. అలాగే, ప్రధాని నరేంద్ర మోదీతో సమావేశం, ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యదర్శి అరుణ్ కుమార్‌ను కలిశారు. దేశ్‌బంధు గుప్త రోడ్‌లో కొత్తగా నిర్మించిన రాష్ట్రీయ్ స్వయం సేవక్ సంఘ్ కార్యాలయం ‘కేశవ్ కుంజ్’ను ఆదివారం సందర్శించిన ఆయన.. సంస్థ ప్రాంగణంలో ఉన్న ‘శ్రీ కేశవ్ బలీరాం హెడ్గేవార్’ విగ్రహానికి నివాళులర్పించారు. వెంకయ్య వెంట ఆయన మిత్రులు డాక్టర్ కామినేని శ్రీనివాస్, తుమ్మల రంగారావు ఉన్నారు. శనివారం ప్రధాని మోదీతో సమావేశమైన వెంకయ్య నాయుడు ఢిల్లీలో ప్రత్యేకంగా సమావేశమైన ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యదర్శి అరుణ్ కుమార్ ఒక వైపు ఉప రాష్ట్రపతి ఎన్నికల నోటిఫికేషన్ విడుదల, మరోవైపు పార్టీ జాతీయ అధ్యక్షుడి నియామకం తదితర పరిణామాల నేపథ్యంలో ఆయన పర్యటన ఆసక్తికరంగా మారింది. ఢిల్లీ పర్యటన సందర్భంగా కీలక అంశాలపై వెంకయ్య నాయుడుతో కేంద్ర ప్రభుత్వ, ఆర్ఎస్ఎస్ ముఖ్యులు చర్చించి.. సలహాలు సూచనలు కోరినట్లు సమాచారం.

## సమయానికి రాని 108 అంబులెన్స్.. ప్రాణాలు కోల్పోయిన యువకుడు




సమయానికి 108 అంబులెన్స్ రాకపోవడంతో ఓ యువకుడు ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటన సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండలం బస్వాపూర్ గ్రామంలో చోటు చేసుకుంది. సంగారెడ్డి : సమయానికి 108 అంబులెన్స్ రాకపోవడంతో ఓ యువకుడు ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటన సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండలం బస్వాపూర్ గ్రామంలో చోటు చేసుకుంది.వివరాల్లోకి వెళ్తే.. బస్వాపూర్ గ్రామానికి చెందిన ఎర్రగొల్ల వెంకటేశం(32) పురుగుల మందు తాగి అపస్మారకస్థితిలోకి వెళ్లాడు. అప్రమత్తమైన కుటుంబ సభ్యులు, స్నేహితులు 108 అంబులెన్స్‌కు ఫోన్ కాల్ చేయగా, చాలాసేపటి వరకు కూడా అది రాకపోవడంతో.. బైక్‌పైనే బాధితుడిని ఆస్పత్రికి తరలించారు స్నేహితులు. 40 కిలోమీటర్లు బైక్‌పై ప్రయాణించి ఆస్పత్రికి చేరేలోగా వెంకటేశం ప్రాణాలు కోల్పోయాడు. సమయానికి 108 అంబులెన్స్ వస్తే వెంకటేశం ప్రాణాలతో బతికేవాడని కుటుంబ సభ్యులు, స్నేహితులు ఆవేదన వ్యక్తం చేశారు.

## ట్రాన్స్‌జెండర్లకు ఉచిత విద్య.. ఓపెన్ వర్సిటీ వీసీ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి వెల్లడి




బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో ట్రాన్స్‌జెండర్లకు ఉచితంగా డిగ్రీ కోర్సులు అందించనున్నట్టు వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి పేర్కొన్నారు. హైదరాబాద్, ఆగస్టు 10 (నమస్తే తెలంగాణ) : బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో ట్రాన్స్‌జెండర్లకు ఉచితంగా డిగ్రీ కోర్సులు అందించనున్నట్టు వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి పేర్కొన్నారు. ఆదివారం ప్రకటనలో తెలిపారు. ట్రాన్స్‌జెండర్లకు ఉచిత విద్య అవకాశాన్ని కల్పిస్తున్న మొట్టమొదటి వర్సిటీ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అని పేర్కొన్నారు.ఈ కోర్సులో ప్రవేశాల కోసం ఇంటర్మీడియట్‌లో ఉత్తీర్ణత సాధించాలని తెలిపారు. వారు ఫీజులు చెల్లించాల్సిన అవసరం లేదని, రిజిస్ట్రేషన్ పేరుతో రూ.500 చెల్లిస్తే చాలని పేర్కొన్నారు. ఉచితంగా స్టడీ మెటీరియల్ కూడా అందిస్తామని తెలిపారు. పూర్తి వివరాల కోసం 040-23680333/ 040-23680555 ఫోన్ నంబర్లలో లేదా

## ఇంజినీరింగ్‌లో 11,638 సీట్లు ఖాళీ.. ప్రభుత్వ కాలేజీల్లోనే అత్యధిక వేకెన్సీలు




రాష్ట్రవ్యాప్తంగా ఇంజినీరింగ్ కాలేజీల్లో 11,638 సీట్లు ఖాళీగా మిగిలిపోయాయి. ఇందులో ప్రభుత్వ కాలేజీల్లోనే అత్యధికంగా మిగిలిపోయాయి. టీజీఎప్‌సెట్-25 తుది విడత సీట్ల కేటాయింపు ఫలితాలు ఆదివారం విడుదల చేశారు.ఎట్-25 తుది విడత సీట్ల కేటాయింపు హైదరాబాద్, ఆగస్టు 10 (నమస్తే తెలంగాణ): రాష్ట్రవ్యాప్తంగా ఇంజినీరింగ్ కాలేజీల్లో 11,638 సీట్లు ఖాళీగా మిగిలిపోయాయి. ఇందులో ప్రభుత్వ కాలేజీల్లోనే అత్యధికంగా మిగిలిపోయాయి. టీజీఎప్‌సెట్-25 తుది విడత సీట్ల కేటాయింపు ఫలితాలు ఆదివారం విడుదల చేశారు. అధికారిక వెబ్‌సైట్ అఅష.ఱఅలో వివరాలు అందుబాటులో ఉంచారు. తుది విడతకు సంబంధించి సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఈ నెల 6న పూర్తిచేశారు. 6, 7 తేదీల్లో వెబ్‌ఆప్షన్ల ప్రక్రియను ముగించారు.ఆప్షన్ల ఆధారంగా సీట్లు కేటాయించారు. సీట్లు పొందిన అభ్యర్థులు ఈ నెల 12లోగా ఫీజు చెల్లించి, సోమవారం నుంచి ఈ నెల 13 వరకు కాలేజీల్లో రిపోర్ట్ చేయాలని సూచించారు. లేదంటే సీట్ల కేటాయింపు రద్దయ్యే అవకాశం ఉంటుందని టీజీఎప్‌సెట్ కన్వీనర్ వెల్లడించారు. మొత్తం 97,369 మంది అభ్యర్థులు సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు హాజరయ్యారు. ఇందులో 40,837 మంది వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకోగా, 91,649 సీట్లలో 80,011 సీట్లు కేటాయించారు. 11,638 సీట్లు మిగిలిపోయాయి. రాష్ట్రంలో 100% అడ్మిషన్లు పొందిన కాలేజీలు 51 ఉన్నాయి. ఇందులో 5 యూనివర్సిటీలు కాగా, 46 ప్రైవేట్ కాలేజీలు ఉన్నాయి.

# ఫిరాయింపు చిక్కులు



సుప్రీంకోర్టు తీర్పుతో పార్టీ ఫిరాయింపులకు అడ్డుకట్ట పడుతుందా? పార్టీ ఫిరాయింపు ఆరోపణలు ఎదుర్కొంటున్న పది మంది తెలంగాణ ఎమ్మెల్యేల విషయంలో మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాలన్న సుప్రీం తీర్పును శాసనసభ స్పీకర్ ఔదాల్చుతారా? చట్ట సభల స్పీకర్లు ఇకపై సుప్రీంకోర్టు పరిధిలోకి వెళతారా? ఈ ప్రశ్నలకు సమాధానాలు లభించాలంటే ఏం చేయాలి? జ్యుడీషియరీ, లెజిస్లేచర్ వ్యవస్థలలో ఎవరిది పై చేయి? చట్ట సభల స్పీకర్ల వ్యవహారాలపై తరచూ వివాదాలు ఎందుకు వస్తున్నాయి? ఈ ప్రశ్నలకు సుప్రీంకోర్టు తాజా తీర్పు సమాధానం చెప్పిందా? అంటే అవుననిగానీ, కాదనిగానీ చెప్పలేని పరిస్థితి! పార్టీ ఫిరాయింపు చట్టం లోపభూయిష్టంగా ఉండటంతోపాటు నిర్ణయాలు తీసుకోవడంలో చట్టసభల స్పీకర్లకు నిర్దిష్ట కాలవ్యవధి లేకపోవడమే వివాదాలకు కారణం అవుతోంది. ఒకప్పుడు చట్ట సభల స్పీకర్లు పార్టీలకు అతీతంగా, న్యాయబద్ధంగా నిర్ణయాలు తీసుకొనేవారు. కాలక్రమంలో స్పీకర్లు చట్టసభల్లో తాము ప్రాతినిధ్యం వహిస్తున్న పార్టీల ప్రయోజనాలకు అధిక ప్రాధాన్యం ఇవ్వడం మొదలుపెట్టారు. దీంతో వివాదాలు న్యాయస్థానాలకు చేరుతున్నాయి. అయితే స్పీకర్ల అధికారాల్లో జోక్యం చేసుకొనే విషయంలో సర్వోన్నత న్యాయస్థానానికి సైతం పరిమితులు ఉన్నందున వివాదాలు వివాదాలుగానే మిగిలిపోతున్నాయి. ఈ నేపథ్యంలోనే భారత రాష్ట్ర సమితికి చెందిన ఎమ్మెల్యేల ఫిరాయింపు వ్యవహారం సుప్రీంకోర్టుకు చేరింది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై సుప్రీంకోర్టు అనర్హత వేటు వేస్తుందని బీఆర్ఎస్ ఆశించింది. అప్పటికే పార్టీ ఫిరాయించిన వారిపై సుప్రీంకోర్టు చర్యలు తీసుకుంటుందని బలంగా చెప్పడం ద్వారా మరికొందరు పార్టీ ఫిరాయించకుండా బీఆర్ఎస్ అడ్డుకోగలిగింది. అయితే సుప్రీంకోర్టు తీర్పు ఆ పార్టీకి ఆశాభంగం కలిగించిందని చెప్పవచ్చు. 'ఆపరేషన్ సక్సెస్%-%పేషెంట్ డెడ్' అన్నట్టుగా తమ తీర్పు ఉండకూడదని భావించిన సుప్రీంకోర్టు... ఫిరాయింపుల విషయంలో నిర్ణయం తీసుకోవడానికి స్పీకర్‌కు మూడు నెలల గడువు విధించింది. ఈ గడువుకు లోబడి స్పీకర్ నిర్ణయం తీసుకోని పక్షంలో పరిస్థితి మళ్లీ మొదటికి వస్తుంది. ఇలాంటి పరిస్థితులు తలెత్తకుండా ఉండాలన్నా, చట్టసభలు%-%న్యాయ వ్యవస్థ మధ్య ఘర్షణ తలెత్తరాదన్నా నిర్ణయాలు తీసుకోవడంలో స్పీకర్‌కు పార్లమెంటు గడువు విధించాలని సుప్రీంకోర్టు తన తాజా తీర్పులో పేర్కొంది. స్పీకర్ వద్ద వివాదాలు ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉంటున్నాయి. ఫలితంగా ఫిరాయింపుల నిరోధక చట్టం అపహాస్యం పాలవుతోంది. ఆ చట్టాన్ని మరింత పకడ్బందీగా సవరించడం తోపాటు స్పీకర్లకు కాలవ్యవధి నిర్ణయిస్తూ పార్లమెంటు చర్యలు తీసుకున్నప్పుడే ఈ సమస్యలకు పరిష్కారం లభిస్తుంది. అప్పటివరకు జ్యుడీషియరీ, లెజిస్లేచర్‌లలో ఎవరిది పైచేయి అన్న అకడమిక్ చర్చలు సాగుతూనే ఉంటాయి.

**అధికారంలో ఒకలా.. విపక్షంలో మరోలా!**

అధికార పార్టీ ప్రయోజనాలు కాపాడటానికే ఆయా చట్టసభల స్పీకర్లు అధిక ప్రాధాన్యం ఇస్తున్నందున సకాలంలో నిర్ణయాలు వెలువడటం లేదు. పార్టీ ఫిరాయింపుల విషయమే తీసుకుందాం. అధికారంలో ఉన్నప్పుడు ఫిరాయింపులను ప్రోత్సహించని పార్టీ లేదంటే అతిశయోక్తి కాదు. ప్రతిపక్షంలోకి వెళ్లాక అవే పార్టీలు అన్యాయం అంటూ ఆక్రోశిస్తుంటాయి. తెలుగు రాష్ట్రాలే ఇందుకు నిదర్శనం. ప్రత్యేక తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ రాష్ట్ర సమితికి చెందిన కొంత మంది ఎమ్మెల్యేలను నాటి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న వైఎస్ రాజశేఖరరెడ్డి కాంగ్రెస్‌లో చేర్చుకున్నారు. ఇలా చేయడం అనైతికం, అక్రమం అని టీఆర్ఎస్ అధినేతగా ఉన్న కేసీఆర్ ఆక్రోశించారు. ఒక పార్టీ తరఫున గెలిచిన వారిని మరో పార్టీలో ఎలా చేర్చుకుంటారని ప్రశ్నించారు? సీన్ కట్ చేస్తే... తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడింది. కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యారు. తాను ఒకప్పుడు తప్పుపట్టిన పనినే ఆయన అధికారంలోకి వచ్చాక దర్జాగా చేశారు. కాంగ్రెస్%-%తెలుగుదేశం %-%కమ్యూనిస్టు పార్టీలకు చెందిన సభ్యులను తమ పార్టీలో కలుపుకొన్నారు. అప్పట్లో శాసనసభలో కేసీఆర్‌కు బొటాబొటి మెజారిటీ మాత్రమే ఉన్నందున ఈ చర్యను ప్రజలు కూడా పెద్దగా ఆక్షేపించలేదు. ఆయన రెండోసారి ముఖ్యమంత్రి అయినప్పుడు సభలో సొంతంగా కావల్సినంత మెజారిటీ ఉండింది. అయినా కాంగ్రెస్, తెలుగుదేశం సభ్యులను చేర్చుకున్నారు. కాంగ్రెస్ పార్టీకి ప్రతిపక్ష హోదా కూడా లభించకుండా చేశారు. ఇందులోని నైతికతను పక్కనపెడితే కేసీఆర్ చర్యను ప్రజలు కూడా ఆక్షేపించారు. ప్రభుత్వ మనుగడకు ముప్పు లేకపోయినా పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించడం ఏమిటన్న ప్రశ్న ఉత్పన్నమైంది. అప్పట్లో తన చర్యను సమర్థించుకునేందుకు... బంగారు తెలంగాణ సాధనకోసం వారంతా తనతో చేతులు కలిపారని కేసీఆర్ చెప్పుకొన్నారు. 2023లో భారత రాష్ట్ర సమితి అధికారం కోల్పోయింది. గతంలో కేసీఆర్ చేసిన విధంగానే తన ప్రభుత్వ సుస్థిరతకోసం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూడా ఫిరాయింపులను ప్రోత్సహించారు. బీఆర్ఎస్ తరఫున గెలిచిన పది మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌తో జట్టుకట్టారు. దీంతో బాధితుడిగా మిగిలిన కేసీఆర్, తమ పార్టీ తరఫున గెలిచి కాంగ్రెస్‌లోకి ఫిరాయించిన వారిపై అనర్హత వేటు వేయాలని స్పీకర్‌కు ఫిర్యాదు చేయించారు. స్పీకర్ ఎంతకీ నిర్ణయం తీసుకోకపోవడంతో ముందు హైకోర్టును, ఆ తర్వాత సుప్రీంకోర్టును ఆశ్రయించారు. కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడు పార్టీ ఫిరాయింపులపై అప్పటి స్పీకర్లు కూడా నిర్ణయాలను పెండింగ్‌లోనే ఉంచారు.

**రాజీనామాలూ 'పెండింగ్'లోనే...**

ఫిరాయింపుల విషయంలోనే కాదు, సభ్యుల రాజీనామాల విషయంలో కూడా స్పీకర్లు నిర్ణయాలు తీసుకోకుండా పెండింగ్‌లో పెడుతున్నారు. రాష్ట్ర విభజనకు ముందు ఉమ్మడి రాష్ట్రంలో స్పీకర్‌గా ఉన్న నాదెండ్ల మనోహర్ సభ్యుల రాజీనామాలను ఆమోదించకుండా కోల్డ్ స్టోరేజ్‌లో పెట్టారు. అప్పుడు కాంగ్రెస్ పార్టీ తరఫున కిరణ్‌కుమార్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నారు. ముఖ్యమంత్రి పదవి తనకు కట్టబెట్టడానికి కాంగ్రెస్ అధిష్ఠానం నిరాకరించడంతో జగన్మోహన్‌రెడ్డి సొంత పార్టీ పెట్టుకున్నారు. కాంగ్రెస్‌కు చెందిన పలువురు ఎమ్మెల్యేలు ఆయనతో చేతులు కలిపారు. వారితో రాజీనామాలు చేయించి ఉప ఎన్నికలు తీసుకురావడం ద్వారా తన బలం ప్రదర్శించుకోవాలని జగన్‌రెడ్డి తలపోశారు. ఉప ఎన్నికలు వస్తే గెలుపు జగన్‌దే అని తేలిపోవడంతో సదరు రాజీనామాలు ఆమోదం పొందకుండా ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి నాటి స్పీకర్ మనోహర్‌పై ఒత్తిడి తీసుకువచ్చారు. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ శాసనమండలిలో కూడా ఇలాంటి పరిస్థితి పునరావృతం అవుతోంది. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు ఆ పార్టీ తరఫున శాసనమండలికి ఎన్నికైన కొందరు రాష్ట్రంలో ప్రభుత్వం మారడంతో తమ సభ్యత్వాలకు రాజీనామా చేశారు. సదరు రాజీనామాలు ఆమోదం పొందితే వారి స్థానాలు కూటమికి దక్కుతాయి. కూటమికి శాసనసభలో తిరుగులేని మెజారిటీ ఉన్నప్పటికీ శాసనమండలిలో వైసీపీకే మెజారిటీ ఉంది. చైర్మన్‌గా కూడా ఆ పార్టీకే చెందిన మోషేన్ రాజు ఉన్నారు. దీంతో ఆయన సదరు రాజీనామాలను ఆమోదించకుండా పెండింగ్‌లో పెట్టారు. చట్టసభల ప్రిసైడింగ్ అధికారులు ఈ విధంగా తమ అధికారాలను దుర్వినియోగం చేస్తున్నారు. 2019లో జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చినప్పుడు శాసనమండలిలో తెలుగుదేశం పార్టీకి మెజారిటీ ఉండేది. అప్పుడు బిల్లులు ఆమోదం పొందడంలో జగన్‌రెడ్డి ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దీంతో శాసనమండలిని రద్దు చేయాలని ఆయన కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేశారు. ఎన్టీరామారావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఉమ్మడి రాష్ట్రంలో ఇలాంటి పరిస్థితి ఎదురుకావడంతో శాసనమండలిని రద్దు చేయించారు. 1983లో ఎన్టీఆర్ అధికారంలోకి వచ్చినప్పుడు శాసనమండలిలో కాంగ్రెస్ పార్టీకి మెజారిటీ ఉండేది. దివంగత రోశయ్య వంటి హేమాహేమీలు కాంగ్రెస్‌లో ఉండేవారు. వారిని ఎదుర్కోవడం ఎన్టీఆర్‌కు సమస్యగా మారింది. ఆ దశలో 'పెద్దల గలభా' పేరిట ఈనాడు పత్రిక పెట్టిన ఒక శీర్షిక సభా హక్కులను ఉల్లంఘించేదిగా ఉందని కాంగ్రెస్ పార్టీ హక్కుల తీర్మానం ప్రవేశపెట్టి ఆమోదం పొందింది. 'పెద్ద'లు అని పెట్టిన శీర్షిక తమను అవమానించేదిగా ఉందనేది అభియోగం.హక్కుల తీర్మానానికి ఆమోదం లభించడంతో ఈనాడు పత్రికకు అప్పుడు చీఫ్ ఎడిటర్‌గా ఉన్న రామోజీరావు శాసనమండలికి రావాలని మండలి చైర్మన్ తాఖీదు ఇచ్చారు. దీనిపై రామోజీరావు సుప్రీంకోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకున్నారు. తమ ఆదేశాలపై స్టే ఇచ్చే అధికారం కోర్టుకు లేదని భావించిన శాసనమండలి రామోజీరావును అరెస్టు చేసి తీసుకురావాలని అప్పటి పోలీస్ కమిషనర్ విజయరామారావును ఆదేశించింది. దీనిపై కూడా కోర్టు స్టే ఇచ్చినందున... స్టే ఇచ్చిన న్యాయమూర్తిని కూడా సభకు రప్పించి మందలించాలని శాసనమండలి భావించింది. రాజ్యాంగపరంగా ఇదొక చిక్కుముడిగా మారింది. అటు కోర్టు ఆదేశాలను పాటించాలా? ఇటు శాసనమండలి ఆదేశాలను పాటించాలా? అన్న సందిగ్ధంలో పోలీసు కమిషనర్ విజయరామారావు చిక్కుకున్నారు. దీంతో చిర్రెత్తుకొచ్చిన ఎన్టీఆర్ శాసనమండలి రద్దుకు శాసనసభలో తీర్మానం చేసి కేంద్రానికి పంపారు. తెలుగునాట శాసనమండలి రద్దు వెనుక జరిగిన కథ ఇది. ఆ తర్వాత కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పుడు శాసనమండలిని పునరుద్ధరించింది. చట్టసభలు%-%న్యాయ వ్యవస్థలలో ఎవరిది పైచేయి? అన్న వివాదం ఏర్పడినప్పుడు ఇలాంటి రాజ్యాంగపరమైన సంక్షోభాలు తలెత్తుతాయి. ఆయా వ్యవస్థలు తమ పరిధికి లోబడి చట్టాలు అపహాస్యం కాకుండా నిర్ణయాలు తీసుకుంటే ఇలాంటి వివాదాలు తలెత్తవు. గతంలో చట్టసభల స్పీకర్లు, చైర్మన్లుగా ఎన్నికైనవారు అప్పటివరకు తాము ప్రాతినిధ్యం వహించిన రాజకీయ పార్టీకి రాజీనామా చేసేవారు. వెంకయ్యనాయుడు ఉపరాష్ట్రపతిగా ఎన్నికైనప్పుడు భారతీయ జనతా పార్టీకి రాజీనామా చేశారు. చట్టంలో లేకపోయినా ఇలాంటి ఉన్నత సంప్రదాయాలను పాటించినవారు ఎందరో ఉన్నారు. ఇప్పుడా పరిస్థితి లేదు. చట్టసభల అధిపతులు పార్టీ సభ్యుల్లా వ్యవహరిస్తున్నారు.

**రాజకీయ వ్యూహాలు...**

ఇప్పుడు మళ్లీ పార్టీ ఫిరాయింపుల విషయానికి వద్దాం. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత తీవ్రంగా ఉందని, ఈ పరిస్థితుల్లో ఉప ఎన్నికలు వస్తే గెలుపు తమదే అన్న ధీమాతో ఉన్న భారత రాష్ట్ర సమితి సుప్రీంకోర్టును ఆశ్రయించింది. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి సహజంగానే ఉప ఎన్నికలు రావడం ఇష్టం ఉండదు. ఈ కారణంగానే ప్రస్తుత వివాదం. పార్టీ ఫిరాయిస్తే అనర్హత వేటు పడుతుందన్న భయం లేకపోతే భారత రాష్ట్ర సమితికి చెందిన మరో పది మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీతో జట్టు కట్టేవారు. ఈ నేపథ్యంలో ఎన్నికైన సభ్యులు చేజారిపోకుండా కాపాడుకోవడంతో పాటు, పార్టీకి ఉజ్వల భవిష్యత్తు ఉందని పార్టీ శ్రేణులలో భరోసా కల్పించేందుకు బీఆర్ఎస్ ఉప ఎన్నికలు కోరుకుంటోంది. ఈ కారణంగానే మూడు నెలల తర్వాత ఉప ఎన్నికలు రావడం ఖాయమని ఆ పార్టీ ప్రచారం చేసుకుంటోంది. రెండు మూడు నెలల క్రితం బీఆర్ఎస్ విజయావకాశాలు మెరుగుపడిన విషయం వాస్తవం. అయితే, రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఇటీవలి కాలంలో తీసుకున్న నిర్ణయాల వల్ల క్షేత్ర స్థాయిలో కాంగ్రెస్ పరిస్థితి మెరుగుపడింది. రైతుబంధు నిధులు విడుదల చేయడం, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టడం, కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయడంతో పాటు రేషన్ కార్డుపై సన్న బియ్యం సరఫరా చేయడం వంటి నిర్ణయాలు కాంగ్రెస్ పట్ల ప్రజల ధోరణి మారడానికి దోహదపడ్డాయి. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు పడి ఉప ఎన్నికలు వస్తాయో రావో అప్పుడే చెప్పలేంగానీ మాగంటి గోపీనాథ్ అకాల మరణంతో జూబిలీహిల్స్ అసెంబ్లీ స్థానానికి మాత్రం త్వరలో ఉప ఎన్నిక జరుగుతుంది. ఈ ఎన్నిక ఫలితంతో తెలంగాణ రాజకీయాలపై కొంత స్పష్టత వస్తుంది. ఈ స్థానాన్ని నిలబెట్టుకోవడం ద్వారా హైదరాబాద్ మహానగరంపై తమ పట్టు సడలలేదని నిరూపించుకోవడానికి భారత రాష్ట్ర సమితి ప్రయత్నాలు మొదలెట్టగా... బీఆర్ఎస్ స్థానాన్ని హస్తగతం చేసుకోవడం ద్వారా నగరంలో కూడా తమ బలం పెరిగిందని రుజువు చేసుకోవడానికి కాంగ్రెస్ సర్వశక్తులూ ఒడ్డనుంది. సాధారణ ఎన్నికలకు మరో మూడేళ్లకు పైగా వ్యవధి ఉన్నప్పటికీ తెలంగాణ రాజకీయాలు ఇప్పటికే వేడెక్కాయి. జన నేతగా ప్రచారం చేయించుకుంటున్న కేటీఆర్ బీఆర్ఎస్‌లో అంతా తానై వ్యవహరిస్తున్నారు. ఆయనకు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మధ్య ఉప్పు%-%నిప్పు అన్నట్టుగా ఉంది. రేవంత్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా గుర్తించడానికి కూడా కేటీఆర్ నిరాకరిస్తున్నట్టుగా ఉంది. హౌలాగాడు, లొట్టపీసుగాడు అని కేటీఆర్ ముఖ్యమంత్రిని సంబోధిస్తున్నారు. ఒక నికృష్టుడు ముఖ్యమంత్రిగా ఉన్నాడు అంటూ తనలోని అక్కసును వెళ్లగక్కుతున్నారు. ఈ ఇరువురి మధ్య ఉండాల్సిన రాజకీయ వైరం వ్యక్తిగత వైరంగా మారుతోంది. రేవంత్‌రెడ్డికి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీలో తిరుగుబాటు రాబోతోంది అన్నట్టుగా తన చేతిలోని మీడియా ద్వారా కేటీఆర్ ప్రచారం చేయిస్తున్నారు. రేవంత్‌రెడ్డి స్థానంలో కాంగ్రెస్ పార్టీ తరఫున మరొకరు ముఖ్యమంత్రి అయితే కేటీఆర్ శాంతించవచ్చు. ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు జగన్ మధ్య నెలకొన్న పరిస్థితి తెలంగాణలో రేవంత్‌రెడ్డి కేటీఆర్ మధ్య నెలకొంది. తమ అంచనాలకు భిన్నంగా రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి కావడాన్ని కేసీఆర్ కుటుంబం జీర్ణించుకోలేకపోతోంది. ఈ కారణంగానే పార్టీ ఫిరాయించిన వారిపై అనర్హత వేటు పడి ఉప ఎన్నికలు రావాలని ఆ కుటుంబం బలంగా కోరుకుంటోంది. ఉప ఎన్నికల్లో విజయం సాధిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం కుప్పకూలిపోయే అవకాశం ఉందని బీఆర్ఎస్ నాయకులు అంచనా వేస్తున్నారు. ఏ కారణం వల్లనైనా రేవంత్‌రెడ్డి నాయకత్వం మారితే ఆ తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం పరిస్థితి దినదిన గండం నూరేళ్ల ఆయుష్షు అన్నట్టుగా ఉంటుంది. ఇలాంటి అంచనాలతోనే ఉప ఎన్నికలకోసం భారత రాష్ట్ర సమితి ఉబలాటపడుతోంది.అయితే సుప్రీంకోర్టు ఆదేశించిన విధంగా శాసనసభ స్పీకర్ మూడు నెలల్లోగా అనర్హత పిటిషన్‌పై నిర్ణయం తీసుకుంటారా? ఒకవేళ తీసుకుంటే ఎటువంటి నిర్ణయం తీసుకుంటారు? అనర్హత వేటు వేయని పక్షంలో పరిస్థితి ఏమిటి? వంటి శేష ప్రశ్నలు మిగిలే ఉన్నాయి. సుప్రీంకోర్టు కంటే పార్లమెంటే సుప్రీం అని ఇటీవలే ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేసిన జగదీప్ ధన్‌ఖడ్ మాటలను స్పీకర్ ప్రసాద్‌కుమార్ ఉటంకించడం గమనార్హం. రాష్ట్రాలు ఆమోదించిన బిల్లుల విషయంలో రాష్ట్రపతికి గడువు విధిస్తూ సుప్రీంకోర్టు జారీచేసిన ఆదేశాలను ప్రస్తావిస్తూ జగదీప్ ఆ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రపతి విషయంలో గడువు విధించే అధికారం సుప్రీంకోర్టుకు లేని పక్షంలో స్పీకర్‌కు కూడా గడువు విధించే అధికారం సుప్రీంకోర్టుకు ఉండదన్నది స్పీకర్ ప్రసాద్‌కుమార్ అభిప్రాయం కావొచ్చు. దీంతో అధికార పరిధి విషయంలో మళ్లీ పేచీ తలెత్తుతుంది. ఒకటి మాత్రం నిజం. పార్టీ ఫిరాయింపుల చట్టాన్ని అన్ని పార్టీలూ అపహాస్యం చేస్తున్నాయి. 2018 తర్వాత కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ భారత రాష్ట్ర సమితిలో విలీనమయిందని ప్రకటించారు.

ఆ తర్వాత కూడా భట్టి విక్రమార్క నాయకత్వంలో పది మంది వరకు కాంగ్రెస్‌లోనే కొనసాగారు. వారిని కాంగ్రెస్ సభ్యులుగానే పరిగణించారు. అయినా కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ బీఆర్ఎస్‌లో విలీనమయిందని ప్రకటించుకున్నారు. ఇంతకంటే హాస్యాస్పదం మరొకటి ఉంటుందా? ఈ నేపథ్యంలో ఫిరాయింపులను తప్పుపట్టే నైతికత బీఆర్ఎస్‌కు లేదని చెప్పవచ్చు. రాజకీయ పార్టీలు నైతిక విలువలకు తిలోదకాలు ఇచ్చినప్పుడు రాజ్యాంగపరమైన మౌలిక ప్రశ్నలు తలెత్తుతాయి. ఫిరాయింపులు, రాజీనామాల విషయంలో స్పీకర్లు ఏళ్ల తరబడి నిర్ణయాలు తీసుకోకుండా కాలయాపన చేస్తే న్యాయస్థానాలు జోక్యం చేసుకోకూడదా? అన్న ప్రశ్నకు ఎవరు సమాధానం చెప్పాలి? ఒక పార్టీ తరఫున ఎన్నికైన వ్యక్తి మరొక పార్టీలోకి మారడం అనైతికం అవుతుంది. అన్ని రాజకీయ పార్టీలూ ఈ అనైతిక చర్యలను ప్రోత్సహిస్తున్నాయి.

**పరిష్కారం ఏది?**

సుప్రీంకోర్టు తాజా తీర్పుతో చిక్కు ముడులు అన్నీ విడిపోతాయని చెప్పలేం. మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాలని నాకు గడువు ఎలా విధిస్తారు? అని స్పీకర్ ఎదురు తిరగవచ్చు. లేదా అలా ఆదేశించడం సమంజసం కాదని మళ్లీ సుప్రీంకోర్టునే ఆశ్రయించవచ్చు. అదే జరిగితే వివాదం కొనసాగుతూనే ఉంటుంది. ఒకవేళ స్పీకర్ సదరు ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటిస్తే వారు కోర్టులను ఆశ్రయించవచ్చు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై స్పీకర్ చర్య తీసుకోని పక్షంలో బీఆర్ఎస్ కూడా మళ్లీ అన్యాయం జరిగిందని తిరిగి సుప్రీంకోర్టును ఆశ్రయించవచ్చు. ఇలాంటి సందేహాలు ఎన్నో ఉన్నాయి. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని బెంచ్ ఇచ్చిన తాజా తీర్పులో చేసిన సూచనలను అమలు చేయడమే ఈ చిక్కుముడులకు ఏకైక పరిష్కారం. ముందుగా పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని పకడ్బందీగా సవరించాలి. ఫిరాయింపులకు పాల్పడే వారికి దొడ్డిదారులు లభించకుండా చట్టాలను సవరించాలి. ప్రస్తుత చట్టంలో ఉన్న లొసుగులను సవరించాలి. ఈ చట్టం అమలులోకి వచ్చాక అది ఎంతగా దుర్వినియోగం అయిందో అందరికీ తెలిసిందే. అందుచేత లోపాలను గుర్తించి సరిచేయడం పెద్ద సమస్య కాదు. కాకపోతే రాజకీయ పార్టీలకు చిత్తశుద్ధి ఉండాలి. ఇక స్పీకర్లు రాజ్యాంగం తమకు కల్పించిన వెసులుబాట్లు, విచక్షణాధికారాలను దుర్వినియోగం చేయకుండా ఉండాలంటే సుప్రీంకోర్టు సూచించిన విధంగా నిర్ణయాలు తీసుకోవడంలో స్పీకర్లకు పార్లమెంటు ద్వారానే గడువు విధించాలి. ఈ సూచన చేయడం ద్వారా స్పీకర్లకు తాము గడువు విధించలేమని సుప్రీంకోర్టు పరోక్షంగా అంగీకరించినట్టు అయింది. 'నా సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నాను' అని ఒక సభ్యుడు మొత్తుకుంటున్నా సదరు రాజీనామాను ఆమోదించకపోవడం ఏమిటి? అదే రాజకీయంగా అవసరం అయినప్పుడు గంటలు, రోజుల వ్యవధిలోనే ఆమోదించడం ఏమిటి? ఇలాంటి చర్యల వల్ల చట్టసభలపైన, స్పీకర్లపైన ప్రజల్లో గౌరవం సన్నగిల్లదా? గౌరవ సభ అని పిలుచుకొనే సభలు తమ గౌరవాన్ని నిలుపుకొనే విధంగా వ్యవహరించాలి కదా? కార్యనిర్వాహక వ్యవస్థపై ప్రజలు ఇప్పటికే విశ్వాసం కోల్పోయారు. న్యాయ వ్యవస్థ, చట్టసభలపై కూడా నమ్మకం సన్నగిల్లుతున్నప్పటికీ వాటికి రాజ్యాంగం కల్పించిన రక్షణల వల్ల ప్రజలు బహిరంగంగా విమర్శలు చేయలేని పరిస్థితి. చట్టాలు చేస్తున్న చట్టసభలే సదరు చట్టాలను సక్రమంగా అమలు చేయకపోవడాన్ని ఏమనాలి? ఫిరాయింపుల బెడదకు శాశ్వత పరిష్కారం లభించని పక్షంలో ప్రభుత్వాలు కూడా సుస్థిరంగా ఉండలేవు. సభ్యుల ఒత్తిళ్లకు ప్రభు త్వాలు లొంగిపోవాల్సిన పరిస్థితి ఇప్పుడుంది. ఈ నేపథ్యంలో అధికార పరిధుల గురించి కాకుండా రాజకీయ పార్టీలన్నీ ఆత్మపరిశీలన చేసుకోవాలి!

# మసిబారిన ఎన్నికల సంఘం!

పేరుకు మనది అతి పెద్ద ప్రజాస్వామిక వ్యవస్థ. ఇప్పుడది మేడిపండు చందంగా మారిపోయిందనడానికి రుజువులు చాలా కనిపిస్తున్నాయి. దాని పొట్ట విప్పి చూస్తే పురుగులు భయపెడుతున్నాయి. ప్రజాస్వామ్యానికి కాపు కాయవలసిన ఎన్నికల వ్యవస్థ అచేతనత్వంలోకి, నిష్క్రియాపరత్వంలోకి జారుకున్నదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. టి.ఎన్. శేషన్ వలె పులిలా గాండ్రించగల అధికారాన్ని ఎన్నికల సంఘానికి మన రాజ్యాంగం దఖలు పరిచింది. గాండ్రించవలసిన రాజ్యాంగ వ్యవస్థలు పెంపుడు చిలకలుగా మారిపోయి, పంజరాల్లోకి చేరిపోయాయి. సర్కారు వారి పాటకు అవి కోరస్‌లు పాడుతుంటే మన ప్రజాస్వామ్యం వర్ధిల్లుతున్నట్టా? మాయల ఫకీర్ల చెరలో మూలుగుతున్నట్టా?కుల, మత, జాతి నెపాలతో ఏ వ్యక్తికీ ఓటు హక్కును తృణీకరించడానికి వీల్లేదని రాజ్యాంగంలోని 325వ అధికరణం స్పష్టం చేసింది. కానీ ఎన్నికలకు మూడు నాలుగు నెలల ముందట బిహార్ ప్రజలు పౌరసత్వ శీల పరీక్షను ఎదుర్కోవలసి వచ్చింది. ఎన్నికల నేపథ్యంలో ఈసీ నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో మాటమాత్రంగానైనా చెప్పకుండానే, ఆ తర్వాత ఓటర్ల జాబితాల ప్రత్యేక వడబోత (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని ప్రకటించారు.నెలరోజుల సమయం మాత్రమే ఇచ్చి ఓటర్లందరూ వారి శాశ్వత నివాసాన్ని నిరూపించుకునే ఆధారాలను సమర్పించాలని ఆదేశాలు జారీ చేశారు. దీనికి ఆధార్‌తో పాటు ఎన్నికల సంఘమే గతంలో జారీచేసిన వోటర్ ఐ.డి. కార్డులు పనికి రావని తేల్చారు.బిహార్ శ్రామికులు లక్షల సంఖ్యలో దినసరి ఉపాధి కోసం పలు ప్రాంతాలకు తాత్కాలికంగా వలస పోతారనే సంగతి తెలిసిందే. వీళ్లంతా హుటాహుటిన సొంతూరికి బయల్దేరి తమ ముల్కీని నిరూపించుకోవలసిన పరిస్థితి. అసలు ఎన్నికల సంఘం ఆదేశాల గురించే వారిలో చాలామందికి తెలిసి ఉండక పోవచ్చు. ఓటర్ల జాబితాను వడపోయాలనే ఆలోచన మంచిదే కావచ్చు.సమగ్రంగా సక్రమమైన రీతిలో ఓటర్ల జాబితాను తయారు చేయాలనుకున్నప్పుడు సరిగ్గా ఎన్నికల ముందే ముహూర్తం పెట్టుకోవడం అనుమానాలకు తావిచ్చింది. అది కూడా అఖిలపక్ష సమావేశంలో చూచాయగానైనా చెప్పకుండా ఆదేశాలు జారీ చేయడాన్ని బట్టి అనుమానాలు మరింత బలపడ్డాయి.ఎన్నికల నిర్వహణతోపాటు, ఓటర్ల జాబితా రూపకల్పన బాధ్యతను 324వ అధికరణం ప్రకారం ఎన్నికల సంఘంపైనే రాజ్యాంగం మోపింది. ఓటరుగా నమోదయ్యే బాధ్యతను పౌరునిపై రాజ్యాంగం పెట్టలేదు. ఓటును అతనికి ఒక హక్కుగా ప్రసాదించింది.పౌరులను ఓటరుగా నమోదు చేయవలసిన బాధ్యతను నిర్వహించవలసిన ఎన్నికల సంఘం అందుకు విఘ్నాలను కల్పించడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమవుతుంది. గతంలో ఎన్నికల సంఘమే జారీచేసిన ఓటరు కార్డులు చెల్లు బాటు కావనడం ఆందోళనకరం. ఈ గుర్తింపు కార్డుల ఆధారంగా ఇప్పటివరకు జరిగినవన్నీ బూటకపు ఎన్నికలే అను కోవాలా?ప్రతిపక్షాలు లేవనెత్తిన అభ్యంతరాలను బేఖాతరు చేస్తూ ఎన్నికల సంఘం కొత్త ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రకటించింది. గత జాబితాలో ఉన్న 65 లక్షల మందిని తొలగించినట్టు ప్రకటించింది. ఇందులో 22 లక్షలు చనిపోయిన వారి పేర్లనీ, 36 లక్షలమంది శాశ్వతంగా వలస పోయారనీ పేర్కొన్నారు. శాశ్వ తంగా వలస పోయినట్టు ఎలా నిర్ధారణకొచ్చారో తెలియదు. ఆ మేరకు వాళ్లేమైనా అఫిడవిట్లు సమర్పించారా? పారదర్శకత ఎక్కడుంది? 22 లక్షలమంది ఏయే సమయాల్లో చనిపోయారో తెలియదు.ఐదేళ్ల కింద జరిగిన బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో 7.36 కోట్ల మందికి ఓటు హక్కు ఉన్నది. ఇప్పుడు వడబోత తర్వాత 7.24 కోట్లమందే నివాస పత్రాలను సమర్పించారని చెప్పారు. ఐదేళ్లలో చనిపోయేవారి సంఖ్యకు రెట్టింపు సంఖ్యలోనైనా కొత్త ఓటర్లు నమోదై ఉండాలి కదా! భారతదేశంలో ప్రతి వెయ్యి జనాభాకు జననాల రేటు 19.3 శాతంగా ఉంటే మరణాల రేటు 7.5 శాతంగా ఉన్నదని కేంద్ర ప్రభుత్వ హెల్త్ ప్రొఫైల్ నివేదిక తెలియజేస్తున్నది. ఈ లెక్కన ఐదేళ్ళలో ఓట్లు పెరగాలి. కానీ తగ్గడం ఆశ్చర్యాన్నీ, ఆందోళననూ కలిగిస్తున్నది.2024 సాధారణ ఎన్నికల తర్వాత గత ఏడాది కాలంగా ఎన్నికల సంఘం పనితీరు మీద తీవ్రస్థాయిలో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రాజకీయ పార్టీలే కాదు, స్వచ్ఛంద సంస్థలు కూడా సంఘం పనితీరును ప్రశ్నిస్తున్నాయి. సాక్ష్యాధా రాలతో అనేక అవకతవకలను ఎత్తిచూపుతున్నాయి. కానీ, ఎన్నికల సంఘం స్పందించడం లేదు. బెల్లం కొట్టిన రాయిలా మౌనాన్నే ఆశ్రయిస్తున్నది. అడపాదడపా బుకాయించేందుకు ప్రయత్నిస్తున్నది. యథా రాజా తథా ప్రజా అంటారు గదా! యథా కేంద్ర ఎన్నికల సంఘం తథా రాష్ట్ర సంఘం.ఆంధ్ర ప్రదేశ్‌లో జరుగుతున్న రెండు జడ్పీటీసీల ఉపఎన్నికలనే తీసుకుందాం. ఎన్ని అక్రమాలు చేసైనా ఈ రెండు స్థానాలను గెలుచు కోవాలని రాష్ట్ర ప్రభుత్వం కంకణం కట్టుకున్నట్టు కనిపిస్తున్నది. అధికారంలో ఉన్న పార్టీ రాజకీయ ఎజెండాకు పోలీసుయంత్రాంగంతోపాటు ఎన్నికల సంఘం కూడా తందానా అంటున్న తీరు విభ్రాంతికరం. మామూలుగానైతే జడ్పీటీసీ ఉపఎన్నికల్లో రాష్ట్ర నాయకులు జోక్యం చేసుకోరు. పార్టీల జిల్లాస్థాయి నాయకులే ప్రచారం చేస్తారు.జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో స్థానిక ఎన్నికలు రాష్ట్రవ్యాప్తంగా జరిగినప్పుడు కూడా ఆయన ప్రచారానికి వెళ్ళలేదు. స్థానిక నాయకత్వానికే బాధ్యత అప్పగించారు. చంద్రబాబు మాత్రం విస్తృతంగానే ప్రచారం చేశారు. ఆ ఎన్నికల్లో బాబు సొంత నియోజకవర్గంలో ఉన్న నాలుగు జడ్పీ టీసీలు, నాలుగు మండల పరిషత్‌లు, ఒక మునిసిపాలిటీని కూడా గెలుచుకొని వైసీపీ క్లీన్ స్వీప్ చేసింది.బహుశా అప్పటి అవమానాగ్ని వారిని ఇప్పటికీ దహిస్తున్నట్టున్నది. ఇప్పుడు ఉపఎన్నికలు జరుగుతున్న రెండు స్థానాల్లో పులివెందుల మండల జడ్పీటీసీ కూడా ఒకటి. దీంతోపాటే అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ గెలిచిన రాజంపేట నియోజకవర్గంలోని ఒంటిమిట్ట స్థానం మరొకటి. ఈ రెండు స్థానాలనూ గెలవడం కోసం భూమ్యాకాశాలను ఏకం చేయడానికి తెలుగుదేశం పార్టీ ప్రయాసపడుతున్నది.ప్రతిపక్ష పార్టీ అభిమానుల్లో, ఓటర్లలో భయోత్పాతం సృష్టించడానికి పాలక పార్టీ దాడులకు తెగబడటం, అధికార దుర్వినియోగానికి పాల్పడటం యథేచ్ఛగా జరిగిపోతున్నది. ఒక ఎమ్మెల్సీ సహా వైసీపీ నాయకులను టార్గెట్ చేసి మరీ దాడులు చేశారు. మేం లేకపోతే వాళ్ల తలలు తెగిపడేవని సాక్షాత్తూ డీఐజీ ర్యాంకు పోలీసు ఉన్నతాధికారే ప్రకటించారు.వైసీపీ వాళ్లపై హత్యాప్రయత్నం జరిగిందని స్వయంగా డీఐజీయే సాక్ష్యం చెబుతుంటే అరెస్టు చేసింది మాత్రం వైసీపీ కార్యకర్తలనే! ఇంత దారుణం జరుగుతుంటే రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఏం చేస్తు న్నట్టు? ఏదోరకంగా పాలక పార్టీని గెలిపించాలనే తాపత్రయంతో నాలుగు గ్రామాల పోలింగ్ బూత్‌లనే పక్క గ్రామాలకు మార్చించారు.ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైన తర్వాత ఇటు వంటి మార్పులు అసాధారణం. ఈ గ్రామాల్లో అత్యధిక సంఖ్యలో వైసీపీ అభిమానులుంటారనీ, పొరుగూరుకు వెళ్ళి ఓటెయ్యడానికి వృద్ధులూ, అనారోగ్యంతో ఉన్నవారు ఆసక్తి చూపకపోవచ్చుననీ, కనుక ప్రతిపక్షం ఓట్లు తగ్గించవచ్చనీ పాలక పార్టీ ఆలోచన కావచ్చు. స్వతంత్రంగా వ్యవహరించ వలసిన ఎన్నికల సంఘం పాలక పార్టీ ఆదేశాలకు తలూపి నిర్హే తుకమైన ఇటువంటి నిర్ణయాలను తీసుకోవడం శోచనీయం.ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించినంతవరకు 2024లో జరిగిన సాధారణ ఎన్నికలు ఎంత ప్రహసనంగా ముగిశాయో, కేంద్ర ఎన్నికల సంఘం వ్యవహార శైలి ఎంత అనుమానాస్పదంగా ఉన్నదో తెలియజేసే ఉదంతాలు ఒక్కొక్కటే బయటకు వస్తు న్నాయి. ఈ అంశాలపై ఇటీవల వైసీపీ ప్రతినిధి బృందం కూడా కేంద్ర ఎన్నికల సంఘానికి ఒక నివేదికను ఇచ్చింది. ఇందులో ప్రధానంగా ఈవీఎమ్‌ల పనితీరుపై అనుమానాలకు కారణాలను వివరిస్తూ, భవిష్యత్తులో జరిగే ఎన్నికల్లో పేపర్ బ్యాలెట్‌ను పునరుద్ధరించే విషయాన్ని ఆలోచించాలని కోరారు. వైసీపీ బృందం ఎన్నికల సంఘానికి నివేదిక ఇవ్వడానికి చాలాకాలం ముందటే 'వోట్ ఫర్ డెమొక్రసీ' (వీఎఫ్‌డీ) అనే స్వచ్ఛంద సంస్థ దేశవ్యాప్తంగా 2024 ఎన్నికల పోలింగ్, కౌంటింగ్ తీరు తెన్నులపై సునిశితమైన అధ్యయనం చేసి, 226 పేజీల నివే దికను విడుదల చేసింది.ఆ ఎన్నికల్లో పెద్ద ఎత్తున అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ, ఆధారాలతో సహా వాటిని నివేదికలో పొందుపరిచింది. ఎన్నికల సంఘం అనుమానాస్పద వ్యవహార శైలిని కూడా ఈ నివేదిక దుయ్యబట్టింది. నివేదికను విడుదల చేయడమే కాకుండా, మరో స్వచ్ఛంద సంస్థ (ఏడీఆర్)తో కలిసి ఢిల్లీలో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేసి వివరాలను వీఎఫ్‌డీ వెల్లడించింది.వీఎఫ్‌డీ వంటి సంస్థల ఆరోపణలను ఎన్నికల సంఘం ఇప్పటివరకు ఖండించలేకపోయింది. దానిపై న్యాయపరమైన చర్యలు తీసుకోవడానికి కూడా సాహసించలేకపోయింది. దీన్ని బట్టి ఏమర్థమవుతుంది? ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన పోలింగ్,కౌంటింగ్ తీరుతెన్నులపై ప్రముఖ సెఫాలజిస్టు ఆరా మస్తాన్ వంటి వాళ్లు కూడా నిశితమైన పరిశీలన చేసి తమ అనుమానాలను ప్రకటిస్తున్నారు.ఎన్నికల్లో పెద్ద ఎత్తున అవకతవకలు జరిగాయనడానికి ఈ పరిశీలనలన్నీ కావలసినన్ని కారణాలను చూపెడుతున్నాయి. వాటన్నింటినీ క్రోడీకరించడం ఇక్కడ సాధ్యం కాకపోవచ్చు. కానీ నాలుగైదు ముఖ్యాంశాలను మాత్రం ప్రస్తావన చేయవచ్చు.పోలయిన ఓట్ల కంటే లెక్కించిన ఓట్లు దేశవ్యాప్తంగా 4 కోట్ల 65 లక్షల పైచిలుకు ఎక్కువ ఉన్నాయనీ, దీని పర్యవ సానంగా దేశవ్యాప్తంగా 79 లోక్‌సభ స్థానాల ఫలితాలు తారు మారయ్యాయనీ వీఎఫ్‌డీ తేల్చింది. పోలింగ్ జరిగిన రోజు రాత్రి 8 గంటల తర్వాత ఈసీ విడుదల చేసిన తుది వోట్ల సంఖ్య కంటే కొన్ని రోజుల తర్వాత విడుదల చేసిన ఓట్ల సంఖ్య అసాధారణ రీతిలో పెరిగిపోవడంలోని ఔచిత్యాన్ని అది ప్రశ్నించింది.గతంలో ఎన్నడూ ఇటువంటి తేడా ఒక శాతాన్ని మించి రాలేదన్న విషయాన్ని గుర్తుచేసింది. వీఎఫ్‌డీ పరిశోధన ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో అనుమానాస్పద ఓట్ల పెరుగుదల 12.54 శాతం. 49 లక్షల పైచిలుకు ఓట్లని వీఎఫ్‌డీ తేల్చింది. వైసీపీ బృందం ఈసీకి సమర్పించిన నివేదికలో ఈ తేడా 51 లక్షలుగా పేర్కొంది. మొత్తం 'లెక్కించిన' ఓట్ల సంఖ్య నుంచీ, కూటమికి లభించిన మొత్తం ఓట్ల నుంచి ఈ 'దొంగిలించిన' ఓట్లను తీసివేసి లెక్కవేస్తే వైసీపీకి, కూటమికి చెరో 46 నుంచి 48 శాతం ఓట్ల వరకు వస్తాయి.2014 ఫలితాలకు ఇది దగ్గరగా ఉన్నది. అప్పుడూ మూడు పార్టీలు కూటమిగా ఉన్నాయి. అప్పుడూ చంద్రబాబు అలవికాని హామీలు ఇచ్చారు. ఇప్పుడు అంతకు మించిన హామీలను ఇచ్చారు. ఈ లెక్కలు కనీసం వాస్తవానికి కొంచెం దగ్గరగా కనిపిస్తున్నాయి.పోలింగ్ ముగిసే సమయానికి 40%-%50 శాతంగా ఉన్న ఈవీఎమ్‌ల బ్యాటరీలు లెక్కింపు రోజున 99 శాతం ఉండటంపై చేసిన ఫిర్యాదుకు ఈసీ స్పందన విచిత్రంగా ఉన్నది. ఫిర్యాదు చేసిన ఈవీఎమ్‌ల జోలికి వెళ్ళకుండా కొత్త మెషీన్లతో మాక్ పోలింగ్ జరిపి చూసుకోమన్నారు. సుప్రీంకోర్టు ఆదేశించినా మైక్రో కంప్యూటర్లలో నిక్షిప్తమైన అసలైన సమాచారాన్ని తనిఖీ చేయడానికి అంగీకరించలేదు.ఐదు శాతం వీవీ ప్యాట్ల లెక్కింపునకు అంగీకరించలేదు. పైగా స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ (ఎస్ఓపీ)ని మార్చి, కౌంటింగ్ ముగిసిన నెలరోజుల తర్వాత సరికొత్త ఎస్ఓపీని విడుదల చేశారు. వీవీ ప్యాట్లనూ ధ్వంసం చేసి ఓడిపోయిన అభ్యర్థులు కోర్టును ఆశ్రయించకుండా వ్యూహా త్మకంగా ఈసీ వ్యవహరించింది.అన్నిటినీ మించి, బూత్‌ల వారీ ఓటింగ్ వివరాలతో అభ్యర్థులకు ఇవ్వవలసిన ఫామ్%-%20ని మూడున్నర నెలల వరకు ఎన్నికల సంఘం అప్‌లోడ్ చేయక పోవడం తీవ్రమైన అనుమానాలకు దారి తీసింది. పోలింగ్ సమయం ముగిసిన తర్వాత కూడా జాతరను తలపించేవిధంగా ఓటర్లు బారులు తీరినందువల్లనే ఈ అసాధారణ పెరుగుదల అని నమ్ముదామంటే సీసీ టీవీ ఫుటేజిలను కూడా ఎన్నికల సంఘం అందుబాటులో లేకుండా చేసింది.కర్ణాటకలోని మహదేవ్‌పూర్ అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో తాము చేసిన పరిశీలన ఫలితాలను కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ ఇటీవలనే ప్రకటించారు. అవకతవకలపై పక్కా ఆధారాలను ఆయన మీడియాకు చూపెట్టారు. జరిగిన గోల్‌మాల్ వ్యవహారానికి ఈ అంశాలు కొత్త కోణాలు. పెద్ద ఎత్తున డూప్లికేట్ ఓట్లున్నాయనీ, ఫేక్ అడ్రస్‌లున్నాయనీ, ఒకే అడ్రస్‌పై డజన్లకొద్దీ ఓట్లున్నాయని ఆధారాలతో సహా ఆయన ప్రదర్శించారు.కొత్త ఓటర్ల నమోదుకు ఉద్దేశించిన ఫామ్%-%6 దుర్వినియోగంపై కూడా ఆయన సాక్ష్యాలను బయటపెట్టారు. ప్రతిపక్ష నేత ఆరోపణలపై సరైన రీతిలో స్పందించకపోగా, రాహుల్‌గాంధీని ప్రమాణం చేయాలని ఈసీ కోరడం ఒక విడ్డూరం. ఎన్నికల సంఘం అంపశయ్యపైకి చేరిందనీ, మన ప్రజాస్వామ్యానికి ప్రమాదం ముంచుకొస్తుందనీ అనడానికి ఈ పరిణామాలే నిదర్శనాలు. రాజకీయ వ్యవస్థలతోపాటు, ప్రజాస్వామ్య ప్రియులు, పౌర సమాజాలు గొంతెత్తి ప్రతిఘటించకపోతే మనం భారీ మూల్యం చెల్లించవలసి రావచ్చు.

## భారీగా పెరిగిన భారత్ ఫారెక్స్ నిలువలు వెల్లడించిన ఆర్‌బీఐ డేటా



భారతదేశ ఫారెక్స్ నిలువలు భారీగా పెరిగాయి. ఫారెక్స్ నిల్వలు 15.267 బిలియన్లు పెరిగాయని రిజర్వ్ బ్యాంక్ డేటా పేర్కొంది. దాంతో దేశం మొత్తం విదేశీ మారక ద్రవ్య నిలువలు 653.966 బిలియన్లకు చేరాయి. గత మూడేళ్లలో ఒక వారంలో అత్యధికంగా పెరగడం ఇదే తొలిసారి. దాదాపు నాలుగు నెలలుగా విదేశీ మారక ద్రవ్య నిల్వలు తగ్గుతూ వస్తున్నాయి. ఇటీవల 11 నెలల కనిష్ఠానికి చేరుకున్నది. ఆ తర్వాత హెచ్చుతగ్గులు నమోదయ్యాయి. గత సంవత్సరం సెప్టెంబర్ మొదటల్లో భారతదేశ విదేశీ మారక ద్రవ్య నిల్వలు ఆల్ టైమ్ గరిష్ఠ స్థాయి 704.89 బిలియన్ డాలర్లకు చేరాయి. అప్పటి నుంచి ఫారెక్స్ నిలువలు వరుసగా తగ్గుతూ వచ్చాయి. ప్రస్తుతం గరిష్ఠ స్థాయితో పోలిస్తే 7శాతం తక్కువగా ఉన్నాయి. రూపాయి పతనం నేపథ్యంలో రిజర్వ్ బ్యాంక్ జోక్యం వల్లే విదేశీ మారక ద్రవ్యం నిలువలు తగ్గడానికి కారణమని భావిస్తున్నారు. యూఎస్ డాలర్‌తో పోలిస్తే రూపాయి ఇప్పుడు ఆల్‌టైమ్ కనిష్ఠానికి చేరుకుంది. విదేశీ మారక ద్రవ్య నిల్వల్లో అతిపెద్ద భాగమైన.. భారతదేశ విదేశీ కరెన్సీ ఆస్తులు (%ఖీజాూ%) 557.282 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయని ఆర్‌బీఐ డేటా పేర్కొంది. ఈ డేటా ప్రకారం.. ప్రస్తుతం బంగారు నిల్వలు 74.325 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. ప్రస్తుతం ఉన్న నిలువలు దాదాపు 10 నుంచి 11 నెలల అంచనా వేసిన దిగుమతులకు సరిపోతాయని అంచనా. 2023లో భారత్ విదేశీ మారక ద్రవ్య నిల్వులకు దాదాపు 58 బిలియన్లు పెంచగా.. 2022లో 71 బిలియన్లు తగ్గాయి. 2024లో 20 బిలియన్లకుపైగా పెరిగాయి.

## ఇండస్‌ఇండ్ పరిస్థితి మెరుగ్గానే

**డిపాజిటర్లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు**

**స్పష్టంచేసిన రిజర్వుబ్యాంక్**




ప్రైవేట్ రంగ బ్యాం కుల్లో ఒకటైన ఇండస్‌ఇండ్ బ్యాంక్ లెక్కల్లో వచ్చిన రూ.2,100 కోట్ల తేడాపై రిజర్వు బ్యాంక్ దృష్టి సారించింది. బ్యాంక్ ఆర్థిక పరిస్థితి నిరాశాజనకంగా ఉన్నదని మార్కెట్లో గుప్పుమన్న వార్తలపై సెంట్రల్ బ్యాంక్ స్పందించింది. బ్యాంక్ ఆర్థిక పరిస్థితికి వచ్చిన ఢోకా ఏమీ లేదని, డిపాజిటర్లు, ఖాతాదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని హామీ ఇచ్చింది. ప్రస్తుతం బ్యాంక్‌లో నెలకొన్న పరిస్థితులను సమీక్షించడానికి, అకౌంటింగ్ తప్పిదాలపై వాస్తవ పరిస్థితులను త్వరగా అంచనావేయడానికి ఇప్పటికే బ్యాంక్ ప్రత్యేకంగా ఆడిట్ బృందాన్ని నియమించినట్లు ఆర్బీఐ పేర్కొంది. ఈ ప్రత్యేక ఆడిట్ బృందం ఈ నెల చివర్లో లేదా వచ్చే నెల తొలివారంలో తన నివేదికను సమర్పించనున్నదని పేర్కొంది. ఈ నివేదిక ఆధారంగా బ్యాంక్‌పై చర్యలు తీసుకుంటామని పేర్కొం ది. ప్రస్తుతం ఖాతాదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, బ్యాంక్ ఆర్థిక మూలాలు దృడంగా ఉన్నాయని, క్యాపిటల్ అడక్వసీ రేషియో 16.46 శాతంగాను, ప్రొవిజన్ కవరేజ్ రేషియో 70.20 శాతంగా ఉన్నదని పేర్కొంది.

### రంగంలోకి ఐసీఏఐ

ఇండస్‌ఇండ్ బ్యాంక్ ఖాతాల్లో నెలకొన్న అవకతవకలపై నిగ్గు తేల్చడానికి చార్టర్డ్ అకౌంటెంట్ సంఘం ఐసీఏఐ రంగంలోకి దిగింది. రూ.2,100 కోట్ల వరకు లెక్కల్లో వ్యత్యాసంపై ఐసీఏఐ ప్రత్యేక దృష్టి సారించింది. బ్యాంక్ ఆర్థిక రిపోర్టింగ్ బోర్డ్ ఇచ్చిన సమీక్షపై ఐసీఏఐ ప్రత్యేకంగా సమీక్షించి త్వరలో రిజర్వుబ్యాంక్‌కు తన నివేదికను సమర్పించనున్నది. బ్యాంక్‌లో అకౌంటింగ్ స్టాండర్డ్స్, ఆడిటింగ్, కంపెనీల చట్టం–2013 ప్రకారం షెడ్యూల్ 2, 3 పై కూడా ప్రత్యేకంగా చర్చించనున్నది. మరోవైపు, గడిచిన ఫారెక్స్ లావాదేవీలకు సంబంధించి హెడ్జింగ్ ఖర్చుల్ని బ్యాంక్ తక్కువగా అంచనా వేసినట్టు ఓ అంతర్గత సమీక్షలో తేలింది. బ్యాంకులో పాలనాపరమైన లోపాలున్నాయన్న దానిపై కూడా ఐసీఏఐ దృష్టి సారించనున్నది. గత వారం బ్యాంక్ సీఈవో, ఎండీ కత్‌పాలియా పదవీకాలాన్ని మూడేండ్లకు పెంచుతూ ఇండస్‌ఇండ్ బ్యాంక్ బోర్డు ప్రతిపాదించినా, ఆర్బీఐ మాత్రం ఏడాదికే అనుమతిచ్చింది.

## అమెరికా సుంకాల ముప్పు ఉన్నా.. బలపడిన రూపాయి

**అమెరికా సుంకాల హెచ్చరికల మధ్య బలపడి ప్రారంభమైన రూపాయి**

**డాలర్‌తో పోలిస్తే 13 పైసలు లాభపడి 87.53 వద్ద ట్రేడింగ్**

**రష్యా-అమెరికా చర్చలపై ఆశలతో మార్కెట్లో సానుకూల దృక్పథం**

**ఆగస్టు 27 నుంచి భారత్‌పై అదనపు సుంకాలు అమల్లోకి వచ్చే అవకాశం**



అంతర్జాతీయంగా నెలకొన్న సానుకూల పరిణామాల నేపథ్యంలో, అమెరికా సుంకాల విధింపుపై ఆందోళనలు కొనసాగుతున్నప్పటికీ సోమవారం డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ బలపడి ప్రారంభమైంది. ఉదయం మార్కెట్ ప్రారంభమైనప్పుడు, రూపాయి 13 పైసలు లాభపడి 87.53 వద్ద ట్రేడ్ అయింది. శుక్రవారం ముగింపు ధర 87.66గా ఉన్న సంగతి తెలిసిందే. ఈ వారం జరగనున్న అమెరికా–రష్యా చర్చల పట్ల మార్కెట్లో ఆశావాహ దృక్పథం నెలకొంది. ఆగస్టు 15న జరగనున్న ఈ చర్చల ఫలితంగా రష్యా–ఉక్రెయిన్ యుద్ధం ముగింపు దశకు చేరుకుంటుందన్న అంచనాలు బలపడ్డాయి. ఈ ఆశావాదమే రూపాయి బలపడటానికి ప్రధాన కారణంగా కనిపిస్తోంది. దీనికి తోడు, అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ ముడి చమురు ధరలు తగ్గడం కూడా రూపాయికి కలిసొచ్చింది. సోమవారం ఉదయం బ్యారెల్ బ్రెంట్ క్రూడ్ ఆయిల్ ధర 66.25 డాలర్లకు పడిపోయింది. అయితే, మరోవైపు అమెరికా నుంచి సుంకాల ముప్పు పొంచి ఉంది. భారత్ నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై 25 శాతం అదనపు సుంకాలను విధించాలని అమెరికా ప్రతిపాదించింది. ఈ కొత్త సుంకాలు ఆగస్టు 27 నుంచి అమల్లోకి వచ్చే అవకాశం ఉంది. ఒకవేళ ఈ సుంకాలు అమలైతే, దేశీయంగా టెక్స్‌టైల్స్, లెదర్, సీఫుడ్ వంటి రంగాలపై తీవ్ర ప్రభావం పడుతుందని, ఇది ఎగుమతి రాబడులను తగ్గించి రూపాయిపై ఒత్తిడి పెంచుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు. రష్యా నుంచి చమురు దిగుమతి చేసుకుంటున్నందుకు గాను చైనా, టర్కీ వంటి దేశాలతో పోలిస్తే భారత్‌పైనే కఠినమైన సుంకాలను ప్రతిపాదించడాన్ని భారత ప్రభుత్వం "అన్యాయం, అహేతుకం" అని తీవ్రంగా విమర్శించింది. ఈ వారంలో దేశీయ, అంతర్జాతీయ ద్రవ్యోల్బణ గణాంకాలు వెలువడనున్నాయి. ఈ నెల 12న దేశీయ సీపీఐ, 14న డబ్ల్యూపీఐ గణాంకాలు విడుదల కానున్నాయి. దీంతో మదుపరులు ఆచితూచి వ్యవహరిస్తున్నారు. విదేశీ సంస్థాగత మదుపరులు (%ఖీ××ం%) అమ్మకాలు కొనసాగిస్తుండగా, దేశీయ సంస్థాగత మదుపరులు (%ఔ××ం%) కొనుగోళ్లతో మార్కెట్‌కు మద్దతునిస్తున్నారు.

# ఎంఎస్ఎంఈలపై ప్రభుత్వం శీతకన్ను

**కాగితాలకే పరిమితమైన నూతన పాలసీ**

**ఇతర రాష్ట్రాలతో మార్కెటింగ్ సమస్యలు**



ఉపాధి రంగానికి ఆయువు పైట్టైన సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల(ఎంఎస్ఎంఈ) రంగం తెలంగాణ రాష్ట్రంలో తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నది. రాష్ట్ర ఏర్పాటు అనంతరం బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పారిశ్రామిక అనుకూల విధానాలతో ఎంఎస్ఎంఈ రంగం ఎంతగానో వృద్ధి చెందింది. ఇంజినీరింగ్, కెమికల్స్, మెటల్, ఆహార ఉత్పత్తులు రాష్ట్ర అవసరాలను తీర్చడంతోపాటు ఇతర రాష్ట్రాలకు కూడా ఎగుమతి అయ్యేవి. అయితే గత కొంతకాలంగా గుజరాత్, మహారాష్ట్ర, తమిళనాడు, ఉత్తర ప్రదేశ్ తదితర రాష్ట్రాల నుంచి తీవ్ర పోటీ ఏర్పడినట్లు మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. అక్కడి ప్రభుత్వాలు ఇస్తున్న ప్రోత్సాహకాల వల్ల తక్కువ ధరకే వారు తమ ఉత్పత్తులను ఎగుమతి చేస్తున్నారని, తెలంగాణ ప్రభుత్వం ప్రోత్సాహకాలను పూర్తిగా విస్మరించడం వల్ల ఆయా రాష్ట్రాల పోటీని తట్టుకునే పరిస్థితి లేకుండా పోయిందని వారు పేర్కొంటున్నారు. ఈ రంగాన్ని ఆదుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త ఎంఎస్ఎంఈ–2024 పాలసీ కాగితాలకే పరిమితం కావడంతోపాటు ప్రభుత్వం నుంచి ఎటువంటి ప్రోత్సాహకాలు అందకపోవడంతో చిన్న..చితక సంస్థలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి.

### గిరాకీ అంతంతే..

ఎంఎస్ఎంఈ ఉత్పత్తులకు గిరాకీ లేకుండా పోతున్నది. ఇతర రాష్ట్రాల నుంచి పోటీ తీవ్రతరం కావడంతో కొనేవాళ్లు కరువయ్యాయని పరిశ్రమ వర్గాలు వెల్లడిస్తున్నారు. రాష్ట్రంలో ప్రధానంగా ఆహార పదార్థాలు, కెమికల్స్, మెటల్ ఉత్పత్తులు, ఎలక్ట్రికల్ యంత్రాలు, ఎలక్ట్రికల్ పరికరాలు, రబ్బర్, ప్లాస్టిక్ ఉత్పత్తులు, అల్లిక–దుస్తుల ఉత్పత్తులు తయారవుతున్నాయి. ఉత్తరప్రదేశ్ నుంచి ఆహార పదార్థాల నుంచి పోటీ ఎదురవుతుండగా.. మహారాష్ట్ర, గుజరాత్ నుంచి ప్లాస్టిక్, కెమికల్స్, తమిళనాడు నుంచి యంత్రాలకు పోటీ ఎదురవుతున్నదని చెబుతున్నారు. ఉత్పత్తి వ్యయంకన్నా తక్కువ ధరకు ఆయా రాష్ట్రాలు మార్కెటింగ్ చేస్తున్నాయని, దీనివల్ల ఉత్పత్తులు అమ్ముకోలేక ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితులు నెలకొన్నాయని వారు వాపోతున్నారు. ఇటీవల కాలంలో ఆంధ్రప్రదేశ్ కూడా రంగంలోకి దిగిందని, ఆయా రాష్ట్ర ఉత్పత్తులను తెలంగాణలో ప్రమోట్ చేయడానికి ఆ రాష్ట్రం పెద్ద ఎత్తున తాయిలాలు ప్రకటిస్తున్నది. ఇప్పటికే మధ్యప్రదేశ్, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాలు ఫార్మా, ఆహార ఉత్పత్తుల పరిశ్రమలను ఆకర్షించేందుకు తరచూ రాష్ట్రంలోని పరిశ్రమ వర్గాలతో సమావేశాలు నిర్వహిస్తున్నాయి. ఓ వైపు రాష్ట్రంలో పరిస్థితులు అనుకూలంగా లేకపోవడం, మరోపక్క ఇతర రాష్ట్రాలు పిలుస్తుండడంతో ఎంఎస్ఎంఈలు పక్క రాష్ట్రాలకు వెళ్లే అనివార్య పరిస్థితులు ఏర్పడుతున్నట్లు చెబుతున్నారు.

### బీఆర్ఎస్ హయాంలో ఎంఎస్ఎంఈల అభివృద్ధి..

**2,500 ఎకరాల్లో 28 పారిశ్రామికవాడల ఏర్పాటుతోపాటు 12 పారిశ్రామికవాడల అప్‌గ్రేడేషన్, మరో 6 కొత్త పార్కుల ప్రతిపాదన**

**దేశంలో ఎక్కడా లేనివిధంగా సుమారు 500 ఎకరాల్లో గ్రీన్ ఎంఎస్ఎంఈ ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు. ఇందులో దాదాపు రూ.1,500 కోట్ల పెట్టుబడులతో 450 పరిశ్రమలు ఏర్పాటుకాగా, వీటిద్వారా 35 వేల మందికి ఉపాధి అవకాశాలు లభించాయి.**

**2014 నుంచి సుమారు 20 వేల ఎంఎస్ఎంఈలు కొత్తగా నమోదు చేసుకున్నాయి. దీంతో మొత్తం సంఖ్య 26 లక్షలకు చేరుకున్నాయి.**

**ప్రస్తుతం రాష్ట్రంలో ఈ చిన్న–చితక సంస్థలు మొత్తంగా రూ.31 వేల కోట్ల పెట్టుబడులు పెట్టాయి.**

**ఈ విభాగంలో ఉపాధి పొందుతున్నవారి సంఖ్య దాదాపు 40 లక్షలు**

**2014–2023 మధ్యకాలంలో ఎంఎస్ఎంఈల వార్షిక వృద్ధిరేటు 11 శాతం నుంచి 15 శాతానికి చేరుకున్నది.**

# రైలు ప్రయాణంలో మిడిల్ బెర్త్‌తో ఇబ్బందులు రైల్వేశాఖ నిబంధనలివే



భారతదేశంలో చౌకన ప్రయాణ రవాణా సాధనంగా రైలు ప్రయాణం ఉంటుంది. ముఖ్యంగా దూర ప్రాంతాలకు ప్రయాణించాలంటే కచ్చితం రైలు ప్రయాణాన్నే ఎంచుకుంటారు. అయితే రైలు ప్రయాణం చేయాలంటే ముందుగానే టిక్కెట్లు బుక్ చేసుకోవాలి. లేదంటే జనరల్ బోగీల్లో వెళ్లాల్సి ఉంటుంది. ఇలా రైలు టిక్కెట్లు బుక్ చేసుకున్నప్పుడు మనకు మిడిల్ బెర్త్ వస్తే ఆ బాధ మామూలుగా ఉండదు. కూర్చోడానికి చాలా ఇబ్బంది పడాల్సి ఉంటుంది. భారతదేశంలో రైలులో ప్రయాణించడం ఒక సాధారణ, అనుకూలమైన రవాణా విధానం. భారతీయ రైల్వేలు ప్రయాణీకులకు అనేక రకాల వసతిని అందిస్తాయి. వాటిలో మూడు–టైర్ బెర్త్‌లతో (ఎగువ, మధ్య, దిగువ) స్లీపర్ కోచ్‌లు ఉన్నాయి. అయితే రైలు ప్రయాణంలో ప్రయాణీకులు తప్పనిసరిగా పాటించాల్సిన కొన్ని నిర్దిష్ట నియమాలు ఉన్నాయి. ముఖ్యంగా మధ్య బెర్త్ విషయానికి వస్తే ప్రత్యేక నిబంధనలు ఉన్నాయి. మధ్య బెర్త్‌లోని ప్రయాణీకులు నిద్రించడానికి తమ బెర్త్‌ను కింద ఉంచుకోవడానికి భారతీయ రైల్వే శాఖ ఒక సమయ వ్యవధిని స్పష్టం చేసింది. మధ్య బెర్త్ వచ్చిన ప్రయాణికులు రాత్రి 10:00 గంటల నుంచి మరుసటి రోజు ఉదయం 6:00 గంటల వరకు పడుకోవచ్చు. నిద్రవేళలు ముగిసిన తర్వాత ప్రయాణీకులు మధ్య బెర్త్‌ను నిటారుగా ఉండే స్థానానికి మడవాలి. ఇది దిగువ బెర్త్‌లో కూర్చోవడానికి స్థలాన్ని అందిస్తుంది, దిగువ, మధ్య బెర్త్‌లపై ఉన్న ప్రయాణీకులు సౌకర్యవంతంగా కూర్చోవడానికి వీలు కల్పిస్తుంది. ముఖ్యంగా పగటిపూట మధ్య బెర్త్‌ను వదిలివేయకూడదని రైల్వే నిబంధనలు ఉన్నాయి. నిద్రపోని సమయాల్లో మధ్య, దిగువ బెర్త్ ప్రయాణీకులకు దిగువ బెర్త్ ఒక సాధారణ సీటింగ్ ప్రాంతంగా పంచుకోవాల్సి ఇది కోచ్‌లోని పరిమిత సీటింగ్ స్థలాన్ని సమర్థవంతంగా ఉపయోగించుకునేలా చేస్తుంది. ఉదయం 6 గంటల తర్వాత మిడిల్ బెర్త్‌లో కూర్చున్న ప్రయాణీకుడు దానిని మడవడానికి నిరాకరిస్తే అది ఇతర ప్రయాణీకులకు అసౌకర్యాన్ని కలిగిస్తుంది. అలాంటి సందర్భాలలో, మిడిల్ బెర్త్ ప్రయాణీకుడిని దానిని మడవమని అభ్యర్థించే హక్కు ప్రయాణీకులకు ఉంటుంది. నిబంధనలను పాటించకపోతే రైలు సిబ్బందికి లేదా టికెట్ ఎగ్జామినర్ నివేదించవచ్చు.

### రైలు ప్రయాణంలో ఇతర నియమాలు

రైళ్లలో ధూమపానం, మద్యం సేవించడం కచ్చితంగా నిషేధించబడింది. ఈ నియమాన్ని ఉల్లంఘిస్తే జరిమానాలు లేదా చట్టపరమైన చర్యలు తీసుకోవచ్చు. ప్రయాణీకులు తమ లగేజీని నిర్ణీత ప్రదేశాలలో, దిగువ బెర్త్ కింద లేదా లగేజీ రాక్‌లపై ఉంచాలి. నడిచే ప్లేస్‌లో లగేజీ పెడితే మీపై చర్యలు తీసుకుంటార. రైలులో రాత్రి 10 గంటల తర్వాత డిమ్ లైట్లను మాత్రమే వేయాలి. ఇతరులకు ఇబ్బంది కలగకుండా ఉండటానికి ఫోన్ల సౌండ్‌ను కూడా తగ్గించాలి. ప్రతి ప్రయాణీకుడు వారికి కేటాయించిన బెర్త్ లేదా సీటు వద్దే కూర్చోవాలి. సీట్ల మార్పిడి పరస్పర అంగీకారంతో మాత్రమే చేయాలి. రైలులో పరిశుభ్రతను కాపాడుకోవడానికి ప్రయాణికులను డస్ట్‌బిన్‌లలో మాత్రమే వ్యర్థాలను వేయాల్సి ఉంటుంది. భారతీయ రైల్వేలు తన 'స్వచ్ఛ రైలు' ప్రచారంలో ప్రయాణికులకు అవగాహన కల్పిస్తున్నారు. అత్యవసరవైద్య పరిస్థితులు లేదా ప్రమాదాలు వంటి నిజమైన అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే అత్యవసర గొలుసును లాగడం అనుమతి ఉంటుంది. అకారణంగా గొలుసు లాగితే జరిమానా చెల్లించాల్సి ఉంటుంది.

# మూడేళ్లల్లో ఎఫ్‌డీలపై ముచ్చటైన రాబడి ది బెస్ట్ మూడు బ్యాంకులివే

ఫిక్స్‌డ్ డిపాజిట్ అనేది మీకు స్థిరమైన రాబడిని ఇచ్చే సురక్షితమైన పెట్టుబడి. ఎఫ్‌డీల్లో ఏడు రోజుల నుంచి 10 సంవత్సరాల వరకు స్వల్ప లేదా దీర్ఘకాలిక కాలానికి పెట్టుబడి పెట్టవచ్చు. మీరు ఎంత పెట్టుబడి పెడతారు? ఎంతకాలం పెట్టుబడి పెడతారు? అనే దానిపై మీరు సంపాదించే వడ్డీ ఆధారపడి ఉంటుంది. ఎఫ్‌డీలపై వడ్డీ రాబడిని ప్రతి నెలా, ప్రతి 3 నెలలకు, ప్రతి 6 నెలలకు, ప్రతి సంవత్సరం, లేదా పెట్టుబడి ముగిసినప్పుడు ఒకేసారి ఎంచుకునే సదుపాయం ఉంది. సాధారణ, సీనియర్ సిటిజన్లు రూ. 8 లక్షలను మూడు ప్రధాన బ్యాంకుల్లో పెట్టుబడి పెడితే రాబడి ఎంత వస్తుంది? అనే విషయాన్ని ఓ సారి తెలుసుకుందాం. ఎస్‌బీఐ సాధారణ పౌరులకు వడ్డీ రేటు 6.75 శాతం ఇస్తుంటే సీనియర్ సిటిజన్లకు వడ్డీ రేటు 7.25 శాతం వడ్డీ ఇస్తుంది. పంజాబ్ నేషనల్ బ్యాంకు బ్యాంక్ ప్రస్తుతం తన 3 సంవత్సరాల ఎఫ్‌డీపైపై సాధారణ పౌరులకు 7 శాతం వడ్డీ రేటును అందిస్తోంది.సీనియర్ సిటిజన్లకు 7.50 శాతం వడ్డీ రేటును అందిస్తోంది. ఎస్‌బీఐ సాధారణ పౌరులకు వడ్డీ రేటు 6.75 శాతం ఇస్తుంటే సీనియర్ సిటిజన్లకు వడ్డీ రేటు 7.25 శాతం వడ్డీ ఇస్తుంది. పంజాబ్ నేషనల్ బ్యాంకు బ్యాంక్ ప్రస్తుతం తన 3 సంవత్సరాల ఎఫ్‌డీపైపై సాధారణ పౌరులకు 7 శాతం వడ్డీ రేటును అందిస్తోంది.సీనియర్ సిటిజన్లకు 7.50 శాతం వడ్డీ రేటును అందిస్తోంది.

1 / 5

బ్యాంకు ఆఫ్ బరోడా సాధారణ పౌరులకు వడ్డీ రేటు 7.15 శాతం వడ్డీ ఇస్తుంటే సీనియర్ సిటిజన్లకు 7.65 శాతం వడ్డీ ఇస్తుంది.

బ్యాంకు ఆఫ్ బరోడా సాధారణ పౌరులకు వడ్డీ రేటు 7.15 శాతం వడ్డీ ఇస్తుంటే సీనియర్ సిటిజన్లకు 7.65 శాతం వడ్డీ ఇస్తుంది.

2 / 5





ఎస్‌బీఐ రూ. 8లక్షల పెట్టుబడిపై సాధారణ పౌరులకు 3 సంవత్సరాల ఫిక్స్‌డ్ డిపాజిట్‌లో అంచనా వేసిన మెచ్యూరిటీ మొత్తం రూ. 9,77,914గా ఉంది. అంటే రాబడి రూ. 1,77,914. సీనియర్ సిటిజన్లకు 3 సంవత్సరాల ఫిక్స్‌డ్ డిపాజిట్‌లో అంచనా వేసిన మెచ్యూరిటీ మొత్తం రూ. 9,92,438గా ఉంటుంది. అంటే రాబడి రూ. 1,92,438గా ఉంటుంది.

ఎస్‌బీఐ రూ. 8లక్షల పెట్టుబడిపై సాధారణ పౌరులకు 3 సంవత్సరాల ఫిక్స్‌డ్ డిపాజిట్‌లో అంచనా వేసిన మెచ్యూరిటీ మొత్తం రూ. 9,77,914గా ఉంది. అంటే రాబడి రూ. 1,77,914. సీనియర్ సిటిజన్లకు 3 సంవత్సరాల ఫిక్స్‌డ్ డిపాజిట్‌లో అంచనా వేసిన మెచ్యూరిటీ మొత్తం రూ. 9,92,438గా ఉంటుంది. అంటే రాబడి రూ. 1,92,438గా ఉంటుంది.

3 / 5

పంజాబ్ నేషనల్ బ్యాంకులో రూ.8 లక్షల పెట్టుబడిపై అంచనా వేసిన మెచ్యూరిటీ మొత్తం రూ. 9,85,151 ఉంది. అంటే మూడేళ్లల్లో రాబడి రూ. 1,85,151. సీనియర్ సిటిజన్లకు అంచనా వేసిన మెచ్యూరిటీ మొత్తం రూ. 9,99,773గా ఉంటే రాబడి రూ. 1,99,773గా ఉంది.

పంజాబ్ నేషనల్ బ్యాంకులో రూ.8 లక్షల పెట్టుబడిపై అంచనా వేసిన మెచ్యూరిటీ మొత్తం రూ. 9,85,151 ఉంది. అంటే మూడేళ్లల్లో రాబడి రూ. 1,85,151. సీనియర్ సిటిజన్లకు అంచనా వేసిన మెచ్యూరిటీ మొత్తం రూ. 9,99,773గా ఉంటే రాబడి రూ. 1,99,773గా ఉంది.

4 / 5

బ్యాంకు ఆఫ్ బరోడాలో రూ.8లక్షల పెట్టుబడిపై అంచనా వేసిన మెచ్యూరిటీ మొత్తం రూ. 9,89,517గా ఉంది. అంటే రాబడి రూ. 1,89,517గా ఉంది. అలాగే సీనియర్ సిటిజన్లకు మెచ్యూరిటీ మొత్తం రూ. 10,04,198గా ఉంది. అంటే అంచనా వేసిన రాబడి రూ. 2,04,198గా ఉంది.

బ్యాంకు ఆఫ్ బరోడాలో రూ.8లక్షల పెట్టుబడిపై అంచనా వేసిన మెచ్యూరిటీ మొత్తం రూ. 9,89,517గా ఉంది. అంటే రాబడి రూ. 1,89,517గా ఉంది. అలాగే సీనియర్ సిటిజన్లకు మెచ్యూరిటీ మొత్తం రూ. 10,04,198గా ఉంది. అంటే అంచనా వేసిన రాబడి రూ. 2,04,198గా ఉంది.






## పవన్ కల్యాణ్ ఫ్యాన్స్ రెడీనా? క్లాప్ బోర్డుతో ఉస్తాద్ భగత్ సింగ్ మేకర్స్ స్టన్నింగ్ వార్త

పవన్ కల్యాణ్ ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ షూటింగ్స్‌పై ఫోకస్ పెట్టాడని తెలిసిందే. ప్రస్తుతం హరిహరవీరమల్లు పార్టు 2, ఓజీ, ఉస్తాద్ భగత్ సింగ్ ఈ స్టార్ యాక్టర్ లైన్‌లో ఉన్నాయి. వీటిలో మోస్ట్ అఎయిటెడ్ ప్రాజెక్టు ఉస్తాద్ భగత్ సింగ్. హరీష్ శంకర్ దర్శకత్వంలో పవన్ కల్యాణ్ టైటిల్ రోల్ పోషిస్తున్న ఉస్తాద్ భగత్ సింగ్ లీడింగ్ ప్రొడక్షన్ హౌజ్ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తోంది. అయితే కార్మిక సంఘాల వేతనాల పెంపు డిమాండ్స్‌తో షూటింగ్స్‌కు తాత్కాలికంగా బ్రేక్ పడ్డ విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సినిమాల అప్‌డేట్స్ విషయంలో నిరాశలో ఉన్న మూవీ లవర్స్, అభిమానులకు అదిరిపోయే న్యూస్ షేర్ చేశారు మేకర్స్. బిగ్ స్క్రీన్స్‌పై అందరి ప్రశంసలు, చప్పట్లు అందుకోవడానికి క్లాప్ బోర్డు షాట్స్‌ను తొలగిస్తున్నాం. ఉస్తాద్ భగత్ సింగ్ ఎడిటింగ్ జెట్ స్పీడులో కొనసాగుతోంది. హరీష్ శంకర్ మీ అందరికి విజువల్ ఫీస్ట్‌లా అనిపించేలా పవర్ స్టార్‌ను నయా అవతార్‌లో చూపించబోతున్నాడు.. అంటూ క్లాప్ బోర్డు స్క్రీన్ షాట్‌ను షేర్ చేశారు మేకర్స్. ఇప్పుడీ ఫొటో నెట్టింట వైరల్ అవుతోంది. ఈ చిత్రంలో శ్రీలీల ఫీ మేల్ లీడ్‌లో నటిస్తుండగా.. రాశీఖన్నాకీలక పాత్రలో నటిస్తోంది. ఇప్పటికే విడుదల చేసిన ఉస్తాద్ భగత్ సింగ్ గ్లింప్స్‌లో భగత్.. భగత్ సింగ్ మహంకాళి పోలీస్‌స్టేషన్, పత్తర్ గంజ్, ఓల్డ్ సిటీ. ఈ సారి పర్ ఫార్మన్స్ బద్దలైపోద్ది.. అంటూ పవన్ కల్యాణ్ స్టైల్ ఆఫ్ మ్యానరిజంతో సాగుతున్న డైలాగ్స్ సినిమాపై హైప్ క్రియేట్ చేస్తున్నాయి.





## ఏలుమలై నుంచి ఎమోషనల్ టచ్‌తో మంగ్లీ కాపాడు దేవా సాంగ్

హీరోయిన్ రక్షిత సోదరుడు రాన్నా హీరోగా డెబ్యూ ఇస్తోన్న చిత్రం ఏలుమలై ప్రియాంక ఆచార్ హీరోయిన్‌గా నటిస్తుండగా.. జగపతిబాబు కీలక పాత్రలో నటిస్తున్నాడు. పునీత్ రంగస్వామి డైరెక్ట్ చేస్తున్న ఈ సినిమా ఫస్ట్ లుక్ రిలీజ్ నుంచి ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. తాజాగా ఈ మూవీ నుంచి కాపాడు దేవా సాంగ్‌ను విడుదల చేశారు మేకర్స్. పాపులర్ సింగర్ మంగ్లీ వాయిస్‌తో సాగుతున్న ఈ పాటను కాసర్ల శ్యామ్ రాశారు. డి ఇమ్మాన్ కంపోజిషన్‌లో మంగ్లీ పాడిన ఈ సాంగ్ హీరోహీరోయిన్ల మధ్య సాగే ట్రాక్‌తో ఎమోషనల్‌గా సాగుతోంది. సినిమా ఎలా ఉండబోతుందనే థీమ్‌ను పాట ద్వారా హింట్ ఇచ్చేసి సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తున్నారు మేకర్స్. కర్ణాటక, తమిళనాడు సరిహద్దులోని చామరాజనగర్, సేలం, ఈరోడ్ లాంటి ప్రాంతాల్లో షూటింగ్ జరుపుకున్న ఈ చిత్రం తెలుగు, తమిళం, కన్నడ భాషల్లో ఒకేసారి రిలీజ్ కానుంది. వాస్తవ సంఘటనల ఆధారంగా తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని నరసింహ నాయక్ సమర్పణలో తరుణ్ సుధీర్ క్రియేషన్స్, డీఈ ఆర్ట్ స్టూడియోస్ బ్యానర్లపై సంయుక్తంగా నిర్మిస్తున్నారు.

## బీచ్‌లో హాట్‌గా, స్టైలిష్‌గా డీజే టిల్లు భామ.. ఇంతకీ ఎక్కడికెళ్లిందబ్బా..?

డీజే టిల్లు సినిమాలో రాధికా పాత్రతో సిల్వర్ స్క్రీన్‌పై మ్యాజిక్ చేసింది నేహా శెట్టి. ఈ సినిమాతో సూపర్ పాపులారిటీ సంపాదించుకున్న నేహాశెట్టి చివరగా విశ్వక్ సేన్ నటించిన గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి చిత్రంలో నటించింది. కాగా ప్రొఫెషనల్ కమిట్‌మెంట్స్‌ను పక్కన పెట్టేసి సరదాగా షికారు చేసే పనిలో పడింది టిల్లు భామ. సముద్ర తీరంలో విహరిస్తూ బీచ్ అందాలను ఆస్వాదిస్తూ సేద తీరుతుంది. ఇంతకీ ఈ బ్యూటీ ఎక్కడికెళ్లిందనే కదా మీ డౌటు. ప్రపంచ ప్రఖ్యాత పర్యాటక ప్రదేశం మాల్దీవులకు వెళ్లింది నేహాశెట్టి. బీచ్‌లో బికినీలో ఓ వైపు ఎంజాయ్ చేస్తూనే.. మరోవైపు స్టైలిష్ అవుట్‌ఫిట్స్‌లో మెరిసింది. ఇప్పుడీ స్టిల్స్, వీడియోలు నెట్టింట రౌండప్ చేస్తూ కుర్రకారుకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి తర్వాత మరే సినిమాకు సైన్ చేయలేదు.

## రివ్యూస్ బాగుంటేనే సినిమా చూడండి: పరదా డైరెక్టర్

అనుపమ పరమేశ్వరన్ ప్రధాన పాత్రలో వస్తోన్న లేడీ ఓరియంటెడ్ చిత్రం 'పరదా'. ఈ సినిమాకు ప్రవీణ్ కండ్రేగుల దర్శకత్వం వహించారు. ఈ మూవీని విజయ్ డొంకాడ, శ్రీనివాసులు పీవీ, శ్రీధర్ మక్కువ నిర్మించారు. తాజాగా హైదరాబాద్‌లో ఈ మూవీ ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఈ ఈవెంట్‌కు హాజరైన దర్శకుడు ప్రవీణ్ కండ్రేగుల ఆసక్తికర కామెంట్స్ చేశారు. సినిమా రివ్యూలు నచ్చితేనే పరదా మూవీ చూడాలని అన్నారు. ఈ చిత్రంలో దర్శన రాజేంద్రన్, సంగీత ముఖ్య పాత్రలు పోషించారు. ప్రవీణ్ మాట్లాడుతూ.. 'నా రెండు సినిమాలు శుభం, సినిమా బండి ఒక జోనర్ చిత్రాలు. కానీ ఈ సినిమా నాకు పర్సనల్‌గా బిగ్ స్కేల్ ఫిల్మ్. వీడు చిన్న సినిమాలు చేస్తు బతికేస్తాడులే అందరు అనుకుంటారు. కానీ ముగ్గురు స్టార్స్‌తో పక్కా కమర్షియల్ సినిమా తీశా. ఈ చిత్రానికి మంచి పేరు తప్పకుండా వస్తుంది. కానీ పేరు ముఖ్యం కాదు.. డబ్బులు రావాలి. ఇలా జరిగితే ఇలాంటి కంటెంట్ సినిమాలు తీసేందుకు నిర్మాతలు రెడీగా ఉన్నారు. అనుపమకు ఇదొక పెద్ద సోలో ఫిల్మ్. అనుష్కకు అరుంధతిలాగే అనుపమకు కూడా ఒక్క ఛాన్స్ ఇవ్వండి. ఇది తనకు చాలా ఫేవరేట్ మూవీ. థియేటర్లకు వెళ్లి సినిమా చూడండి. రివ్యూలు బాగుంటేనే మా చిత్రాన్ని చూడండి. ఇది నా ఛాలెంజ్' అంటూ మాట్లాడారు. కాగా.. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం ఆగస్టు 22న థియేటర్లలో సందడి చేయనుంది.








## ఈసారి బిగ్‌బాస్‌నే మార్చేశారట.. 'డబుల్ హౌస్.. డబుల్ డోస్' సీజన్-9 ప్రోమో..

హైదరాబాద్: 'ఎప్పుడైనా పాత సిలబస్‌తో కొత్త ఎగ్జామ్ రాస్తావా' అంటూ వెన్నెల కిషోర్‌ను ప్రశ్నిస్తున్నారు నాగార్జున ఆయన వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్న తెలుగు రియాల్టీ షో 'బిగ్‌బాస్'. ఇప్పటివరకూ 8 సీజన్లు పూర్తి చేసుకున్న ఈ షో 9వ సీజన్‌కు రెడీ అవుతోంది. ఈ సందర్భంగా స్పెషల్ ప్రచార చిత్రాన్ని విడుదల చేసింది. ఇందులో వెన్నెల కిషోర్ హౌస్‌లోకి వెళ్లేందుకు సిద్ధమవగా, సీజన్9లో నాగార్జున చెప్పిన కండీషన్స్ విని ఆయన ఆశ్చర్యపోయారు. 'ఈసారి డబుల్ హౌస్.. డబుల్ డోస్' అంటూ సీజన్‌పై ఆసక్తిని పెంచారు. అంతేకాదు, 'బిగ్‌బాస్‌నే మార్చేశా' అంటూ నాగార్జున ట్విస్ట్ ఇచ్చారు. సెలబ్రిటీలతో పాటు, సామాన్యులకు ఈసారి పెద్ద పీట వేయబోతున్నట్లు తెలుస్తోంది. త్వరలోనే సీజన్9 బుల్లితెర ప్రేక్షకుల ముందుకు రానుంది.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad "office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332